
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:302 హైదరాబాద్, బుధవారం, 28 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

# విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దు..

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు ( పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ) కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ(మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు తెలంగాణలో ప్రవేశించాయని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రాష్ట్రానికి రావడంతో మిగతా ధాన్యం సేకరించడం కొంత ఇబ్బందిగా మారిందని అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించామని ప్రకటించారు సీఎం రేవంత్‌రెడ్డి. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని ప్రకటించారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

అలా దుష్ప్రచారం చేశారు..

'కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలుతోనేనని దుష్ప్రచారం చేశారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి. కలెక్టర్లు విధుల్లో యాక్టివ్‌గా ఉండాలి. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి. ఒక్క నిమిషం వృథా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది. వానాకాలం సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి..

'కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించుకోండి. భూ భారతి పేద రైతులకు చుట్టం. భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూ భారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలి. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు అందించండి. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి. ఈనెల 29, 30 తేదీల్లో జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి. జూన్ 1వ తేదీ నాటికి పూర్తి నివేదిక అందించాలి. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# రాజీవ్ యువవికాసం.. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లు

హైదరాబాద్: రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి సీతక్క తెలిపారు.



# కేబినెట్ విస్తరణకు ముహూర్తం

హైదరాబాద్, మే 27 (

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ మళ్లీ తెరపైకి వచ్చింది. ముఖ?యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే బస చేయడంతో మంత్రి వర్గ విస్తరణ కోసమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. నీతి ఆయోగ్ భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పెద్దలతో భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జితో చర్చించారు. ఆదివారం రాత్రి సమావేశంలో ఓ నిర్ణయానికి రాలేకపోవడంతో సోమవారం కూడా సీఎం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.తెలంగాణ మంత్రి వర్గంలోకి కొత్తగా ఎంతమందికి అవకాశం కల్పించాలనే విషయంలో పార్టీలో చర్చ కొనసాగుతోంది. మంత్రి వర్గ రేసులో మహబూబ్ నగర్ నుంచి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి. సుదర్శన్ రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆదిశ్రీనివాస్, మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్ వంటి వారు పోటీ పడుతున్నారు. వీరిలో నలుగురికి మాత్రమే చోటు దక్కే అవకాశం ఉంది.మహిళా కోటాలో ఎమ్మెల్సీ విజయశాంతి పేరు కూడా కొత్తగా తెరపైకి వచ్చింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెలమలలో ప్రేమ్ సాగర్ రావు, ఎస్సీలలో గడ్డం వివేక్, ఎస్టీలలో బాలూనాయక్, శంకర్ నాయక్, ఓబీసీ నుంచి వాకాటి శ్రీహరి, విజయశాంతిల పేర్లు ఉన్నాయి. మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్, ఫహీమ్ ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఒక్కో వర్గం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయిఇక హైకమాండ్ పిలుపుతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తదితర తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొలిక్కి రాగా.. పిసిసి కార్యవర్గ కూర్పు పై మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించిన అధిష్టానం సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే ఈ జాబితాను ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు ఖర్గే, రాహల్, కేసి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశం తర్వాత మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినా పిసిసి కార్యవర్గంపై మాత్రం ఇంకా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పులో సామాజిక సమీకరణాలకు కాంగ్రెస్ పెద్దపీట వేసున్నట్టు తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సుమారు 70 శాతం అవకాశం కల్పించనున్న కాంగ్రెస్ వర్గాలు చర్చ జరుగుతోంది.



# కవిత సంచలనం నిర్ణయం..

%హైదరాబాద్, మే 27: బీఆర్ఎస్‌లో అంతర్గత పోరు తారా స్థాయికి చేరుకున్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ బయటకు రావడంతో మొదలైన ఈ పొలిటికల్ సైక్లోన్.. మరింత తీవ్రంగా మారేలా కనిపిస్తోంది. ఎమ్మెల్సీ కవిత.. తన తండ్రి పార్టీని కాదని కొత్త పార్టీ స్థాపించాలని ఆలోచిస్తున్నారట. ఇదే విషయాన్ని కేసీఆర్ పంపిన దూతలకు కూడా తేల్చి చెప్పారట. అంతేకాదు.. జూన్ 2న కొత్త పార్టీపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని జాగృతి నేతలు బయట ప్రచారం చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది.




%బీఆర్ఎస్ పార్టీలో తనకు ప్రాధాన్యత దక్కడం లేదనే అసంతృప్తితో ఎమ్మెల్సీ కవిత ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఆమె ఏ సభ, సమావేశాల్లో పాల్గొన్నా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే విధంగానే కామెంట్స్ చేస్తూ వచ్చారు. తాజాగా బీఆర్ఎస్ వరంగల్ సభ తరువాత పార్టీ తీరుపై కేసీఆర్‌కే నేరుగా లేఖ రాశారు. ఈ లేఖ లీక్ అవడంతో.. తెలంగాణ రాజకీయం షేక్ అయ్యింది. ఆ తరువాత పరిణామాలు కూడా చాలా హీట్ క్రియేట్ చేశాయి. అమెరికా నుంచి వచ్చిన కవిత.. ఎయిర్‌పోర్టులోనే మీడియాతో మాట్లాడారు. ఆ లేఖ తాను రాసిందేనని కన్ఫామ్ చేసిన ఆమె.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ బాంబ్ పేల్చారు. ఇక కవిత లేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం స్పందించారు. కవితకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు.

దూతలతో మంతనాలు..

పరిస్థితులు చేయి దాటిపోతుండటంతో కవిత వద్దకు కేసీఆర్ తన దూతలను పంపించారు. కవిత అసంతృప్తికి గల కారణాలపై చర్చించారు. అయితే, వీరి చర్చలు సైతం విఫలమైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తనకు బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేకుంటే తన దారి తాను చూసకుంటానని కేసీఆర్‌కు కవిత స్పష్టం చేశారట. కొత్త పార్టీ కూడా పెట్టే ఆలోచనలతో ఉన్నట్లు స్పష్టం చేశారట.

జూన్ 2న కొత్త పార్టీ..

ఇదిలా ఉంటే.. కవిత బీఆర్ఎస్‌ను వీడి కొత్త పార్టీ పెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్‌లో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని.. ఇక ఆ పార్టీలో ఉండాలనుకోవడం లేదని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే కవిత వరుసగా పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని అంటున్నరు. ఇప్పటికే జాగృతిని విస్తరిస్తూ పలు కొత్త కమిటీలను కవిత ఏర్పాటు చేశారు. వరుసగా జాగృతి నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ కమిటీలను ప్రకటిస్తున్నారు. మంగళవారం నాడు సింగరేణి జాగృతి కమిటీని కవిత ప్రకటించారు. తొమ్మిది మంది కన్వీనర్లను నియమించారు. బహుజన సామాజిక న్యాయం ట్యాగ్ లైన్‌తో ప్రజల్లోకి వెళ్లాలని కల్వకుంట్ల కవిత భావిస్తున్నట్లు ఆమె అనుచరులు చెబుతున్నారు.

ప్రతిపక్షాలు సైతం..

కవిత కొత్త పార్టీ పెడతారని.. జూన్ 2వ తేదీన కొత్త పార్టీని ఆమె ప్రకటిస్తారని ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో చీలిక ఖాయం అని, కేటీఆర్ నాయకత్వాన్ని కవిత అంగీకరించడం లేదంటున్నారు. ఈ కారణంగానే ఆమె సొంత పార్టీ పెట్టబోతున్నట్లు ప్రత్యర్థి పార్టీల నేతలు అంటున్నారు.

# రెండు ముక్కలుగా గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, మే 27

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను రెండు ముక్కలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనివల్ల అభివృద్ధి ఈజీ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి దాదాపు 625 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్నది. ఇక మిగిలిన మున్సిపాలిటీలను వీలినం చేస్తే జీహెచ్ఎంసీ పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. అప్పుడు దేశంలోనే అతిపెద్ద నగరంగా హైదరాబాద్ నిలుస్తుంది. అప్పుడు ఓఆర్ఆర్ వరకు ఉన్న నగరాన్ని ఒక్కటే కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండు భాగాలుగా విభజించడమా అనే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అయితే పరిపాలన సౌలభ్యం కోసం రెండు భాగాలుగా చేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై ఢిల్లీ, ముంబై నగరాల విస్తీర్ణం, ఆ కార్పొరేషన్లు పనిచేసే తీరుపై ఆధ్యయనం చేయడానికి ఒక బృందం అయా నగరాల్లో పర్యటించేందుకు సిద్ధమైంది. కాగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం దాదాపు ఖరారు అయినప్పటికీ మొత్తాన్ని ఒక కార్పొరేషన్ గా ఉంచడమా? లేక రెండుగా విభజించడమా అనేదానిపై చర్చ సాగుతోంది. ఇక మున్సిపాల్ ఎన్నికల కోసం ఓఆర్ఆర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లో డిలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) చేమాలని ప్రభుత్వం భావిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే ఆ ప్రక్రియను మొదలు పెట్టింది. అయితే ఒఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మాత్రం గ్రేటర్ పరిధిలోకి తెచ్చే ఉద్దేశంతో అక్కడ ఎలాంటి డిలిమిటేషన్ మొదలు పెట్టలేదు. మరోవైపు ఓఆర్ఆర్ పరిధిలో, ఓఆర్ఆర్ బయట ఒకే విధమైన అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కు వేర్వేరుగా ఇద్దరు కార్యదర్శులను నియమించారు.గ్రేటర్ ను విస్తరించడంలో భాగంగానే ఇద్దరు సెక్రటరీలను నియమించినట్లు తెలుస్తోంది. ఓఆర్ఆర్ వెంట ఉన్న 51 గ్రామాలను ఓఆర్ఆర్ లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 158 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఓఆర్ఆర్ లోపల 28 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. ఓఆర్ఆర్ కు, ఆర్ఆర్ఆర్ కు మధ్య 18 మున్సిపాలిటీలు వాటి అవతల మొత్తం 130 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే ఢిల్లీని 2012లో పరిపాలన సౌలభ్యం కోసమని నార్త్, సౌత్, ఈస్ట్ అని మూడు భాగాలుగా విభజించి మూడు కార్పొరేషన్లుగా ప్రటించారు. అయితే ఆ తర్వాతా 2022లో తిరిగి మూడింటిని ఒకే కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ విస్తీర్ణం ప్రస్తుతం 1,400 చదరపు కీలోమీటర్లు. దీనివల్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. మరొవైపు నగర విస్తీర్ణం వల్ల అభివృద్ధి త్వరిత గతిన సాగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాతాయన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే హైదరాబాద్ నగరం , ఢిల్లీ ని ఒకే రీతిన చూడలేమని, దేశానికి ఢిల్లీ రాజధాని కావడంతో పాటు ఓఆర్ఆర్ వరకు ఉన్న హైదరాబాద్ ను చూస్తే అది ఢిల్లీ తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. కనుక గ్రేటర్ హైదరాబాద్ ను రెండు భాగాలుగా విభజిస్తే పారిపాలన సౌలభ్యానికి మంచిదన్న అభిప్రాయం ఉంది. మొత్తాన్ని రెండుగా విభజించడం రెండు ఒకేలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

భారత శక్తి
VOICE OF INDIAN

## కొత్త చరిత్ర సృష్టిస్తున్న భారత్

ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్ ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. 140 కోట్లకు పైగా జనాభాతో అపారమైన మానవ వనరులతో బలమైన దేశీయ డిమాండ్‌తో ఇండియా దూసుకుపోతుంది. తాజాగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి కొత్త చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో జపాన్‌ను అధిగమించడం ఒక ముఖ్యమైన మైలురాయి. కేవలం రెండున్నర నుంచి మూడేళ్లలో జర్మనీని కూడా దాటి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్ ఈ స్థాయికి చేరుకోవడానికి అనేక కారణాలు దోహదపడ్డాయనే చెప్పాలి. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం ఇటీవల నీతి ఆయోగ్ సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాలను తెలుపుతూ.. భారతదేశం 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని స్పష్టం చేశారు. బలమైన దేశీయ వినియోగం భారతదేశంలో భారీ జనాభా ఉండడం వల్ల దేశీయంగా వస్తువులు, సేవల వినియోగం గణనీయంగా పెరిగింది. ఇది ఆర్థిక వ్యవస్థకు ఒక స్థిరమైన పునాదిని అందించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుదల ఆర్థిక వృద్ధికి దోహదపడింది. మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, పోర్టులు, విద్యుత్), డిజిటల్ ఇండియా వంటి పథకాలలో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఊు, దివాలా కోడ్ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. వ్యాపారం చేయడానికి సులువుగా ఉండే వాతావరణాన్ని కల్పించాయి. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాయి. ఐటీ, సాఫ్ట్‌వేర్ సేవలు వంటి వాటిలో భారత్ ఈ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. సేవల రంగం జీడీపీలో సింహభాగాన్ని కలిగి ఉంది. స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి తీసుకున్న చర్యలు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు స్థిరత్వాన్ని అందించాయి. ఇది పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. చైనా మీద ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న ప్రపంచ కంపెనీలు, భారతదేశాన్ని ఒక ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయి. ముఖ్యంగా ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు భారతదేశంలో తమ ఉత్పత్తిని పెంచాలని చూస్తున్నాయి. నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు.. డోనాల్డ్ ట్రంప్ వంటి వారు ఆపిల్ ఫోన్ల తయారీ అమెరికాలోనే జరగాలని డిమాడ్ చేస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారతదేశం ఆపిల్ ఫోన్లను మరింత చౌకగా తయారు చేయగల దేశంగా భారత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశానికి పెద్ద సానుకూల అంశం. రెండో విడత అసెట్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను సిద్ధం చేస్తున్నట్లు.. దీనిని ఆగస్టులో ప్రకటిస్తామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇది ప్రభుత్వానికి మరింత ఆదాయాన్ని సమకూర్చి, పెట్టుబడులకు దోహదపడుతుంది.ప్రస్తుతం ఈ ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ప్రధాని మోదీ చెబుతూ వస్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలను వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, పరిశోధన అభివృద్ధి వంటి రంగాలపై మరింత దృష్టి పెట్టడం అవసరం.భారతదేశం కేవలం ఆర్థికంగానే కాకుండా ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని కూడా పెంచుకుంటోంది. 'విశ్వగురు'గా మారాలన్న లక్ష్యం, ఆర్థిక బలోపేతంతో మరింత సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ సాఫీగా ముందుకు సాగుతోంది. బలమైన సూక్ష్మ ఆర్థిక వనరులు, ఆర్థిక విధానాల్లో స్థిరత్వం ఇందుకు దోహదపడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, కమోడిటీ ధరల పెరుగుదల, భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావంతో ఫైనాన్షియల్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. 2031 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ భారత ఆర్థిక వ్యవస్థ కోసం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ కాలంలో దేశ జిడిపి వార్షిక వృద్ధి రేటు 6.7 శాతానికి తగ్గుతుంది. 2025 ఆర్థిక సంవత్సరం నుండి 2031 ఆర్థిక సంవత్సరం వరకు వార్షిక జీడీపీ కోవిడ్ మహమ్మారికి ముందు దశాబ్దంలో (10 సంవత్సరాలు) సగటు వృద్ధి రేటు 6.6 శాతంగా ఉంటుందని కూడా పేర్కొంది. ప్రపంచ పరిస్థితులలో ఏదైనా పెరుగుదల, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత సరఫరా గొలుసులో అంతరాయం కలిగించవచ్చు దేశాల మధ్య వాణిజ్యంలో అంతరాయం ఏర్పడవచ్చు. ముడి చమురు ధరలు పెరగవచ్చు.ప్రపంచ సమస్యలు దేశ ద్రవ్యోల్బణం రేటును ప్రభావితం చేయవచ్చు. ఇన్‌పుట్ ఖర్చులు పెరగవచ్చుఆర్థిక లోటును తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ప్రభావం అభివృద్ధిపై కూడా కనిపించాలి.నివేదికలో, వాతావరణ పరిస్థితులు, భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు వృద్ధి, ద్రవ్యోల్బణానికి ప్రధాన ప్రమాదాలుగా పరిగణించబడ్డాయి.

# కొడాలికి బిగ్ షాక్



విజయవాడ, మే 28,

మాజీ మంత్రి కొడాలి నానికి బిగ్ షాక్ తగలనుంది. నేడో, రేపు కొడాలి నాని అరెస్టు కానున్నట్లు తెలుస్తోంది. కేసుకు విచారణకు సహకరించకపోవడం, పారిపోతాడనే కారణంతో ఇప్పటికే కొడాలి నానిపై లుక్ అవుట్ వారెంట్ జారీ చేశారు. అయితే కొడాలి నాని గత కొంత కాలం నుంచి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్నాడు.కొడాలి నానిపై ఇప్పటికే కేసులు ఉన్నాయి. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి, విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నింటిపై విచారణ జరుగుతోంది.ఇదిలా ఉండగా కొడాలి నాని ఇటీవల హైదరాబాద్ లోని సంధ్య కన్వెన్షన్ లో ఓ వివాహ వేడుకకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే నానికి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.నాని ఆరోగ్యం ఇంకా సెట్ కాలేదని మెరుగౌన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే కృష్ణ జిల్లా ఎస్పీ నానిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నాని అమెరికా వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ నోటీసులు జారీ అయినట్లు ప్రచారం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నానిపై లుకౌట్ నోటీసు జారీ అయ్యింది. ఏపీలో కొడాలి నానిపై ఇప్పటికే అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాలతో ఈ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అయితే లుకౌట్ నోటీసులు జారీ చేసిన రోజే మాజీ మంత్రి కొడాలి నాని ట్విస్ట్ ఇచ్చారు.. ఆయన హైదరాబాద్‌లో ఓ శుభాకార్యానికి హాజరై అందరికి షాకిచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక వేడుకలో కనిపించారు. ఒక వైపు ఏపీ పోలీసులు విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశామని హడావిడి చేస్తుంటే.. కొడాలి నాని మాత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది. ముంబైలో సర్జరీ తర్వాత కొడాలి నాని బయటకు వచ్చారు. ఈ సర్జరీ తర్వాత ఆయన చాలా సన్నగా అయ్యారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. కేంద్ర హోంశాఖలోని ఇమిగ్రేషన్ విభాగం ఆయనపై ఓూఅ (లుకౌట్ సర్క్యులర్) జారీ చేసింది. ఆయన వైద్యం కోసం విదేశాలకు వెళ్లే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కొడాలి నాని అక్రమాలపై విచారణ జరుగుతుండటంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతూ ముంబైలో సర్జరీ చేయించుకోగా.. ఆయన మెరుగైన వైద్యం కోసం అమెరికాకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా ఓూఅ జారీ చేశారు.. అలాగే ఆయన పాస్‌పోర్ట్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.నానిపై ఇప్పటికే కేసులు నమోదైన సంగతి తెలిసిందే. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. టిడ్కో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.అలాగే 2022లో నిబంధనలకు విరుద్ధంగా గుడివాడలో క్యాసినో నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ ఆటోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం గోదాము ఖాళీ చేయించారని ఆయనతో పాటు అప్పటి జేసీ మాధవీలత, ఇతరులపై బాధితుడు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన సుమారు 9 ఎకరాల భూమిని కాజేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన ఫైలు కనిపించకుండా పోయిందనే ఆరోపణలు వచ్చాయి.. అప్పట్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదట. ఈ క్రమంలో కొడాలి నానిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.కొడాలి నాని ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే గుండెం సంబంధిత సమస్యలు ఉన్నాయని.. మెరుగైన వైద్యం కోసం ముంబైకు ప్రత్యేక విమానంలో తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా కీలకమైన కార్డియాక్ సర్జరీలను చేశారు. కొడాలి నాని ముంబైలోనే కొద్దిరోజులు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.. ఆయన కోలుకున్న తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోనే ఉంటున్నారు.

# గ్రౌండ్ లెవల్ లో అనుకున్నంత ఈజీ కాదా

అనంతపురం, మే 28, (

జేసీ ప్రభాకర్ రెడ్డి సీనియర్ నేత. ఆయన ప్రతి మాట ఆవేశంతో మాట్లాడినప్పటికీ అందులో ఏదో ఒక అర్థం ఉంటుందంటారు. అలాంటి జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కూటమి పార్టీల్లో కొంత ఆలోచనలో పడేశాయి. ఇంకా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాకముందే జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా అనేశారంటి? అన్న కామెంట్స్ మొదలయ్యాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కొందరు అంటుంటే.. ఏడాదిలోనే ఆయన అలా ఎలా చెప్పేస్తారంటూ మరికొందరు జేసీ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. జేసీ ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో తమకు తెలియదని అప్పటికే జనం పల్స్ ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చాలా తీవ్రమైన పోటీ ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆయన ఒక్క తాడిపత్రి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ వ్యాఖ్యలు చేయలేదట. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిపై ఆయన తెలుసుకుని అలా మాట్లాడారని కొందరు టీడీపీ నేతలే చెబుతున్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల ఎన్నికలకు ముందున్న సానుకూలత ఇప్పుడు లేదని అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వైసీపీ కేవలం రాష్ట్రంలో పదకొండు ఎమ్మెల్యే స్థానాలకే పరిమితమయింది. అయితే ఈసారి గట్టి పోటీ ఉంటుందని చెప్పడం అంటే జేసీ క్యాలిక్యులేషన్ ఏంటి అన్న దానిపై కూటమి పార్టీల్లో చర్చ జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తుంది. జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పింఛను నాలుగువేల రూపాయలకు పెంచింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించింది. మిగిలిన హామీలను అమలుపర్చడానికి వరసగా జూన్ పన్నెండోతేదీ నుంచి క్యాలెండర్ విడుదల చేస్తామని, నెలకు ఒక హామీని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. వచ్చే నెలలో రెండు ప్రతిష్టాత్మకమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే బహిరంగంగా ప్రకటించారు. డేట్ కూడా చెప్పారు కాబట్టి ఇది ఖచ్చితంగా నాడు అమలు చేయాల్సిందే. ఈ సమయంలో మరో నాలుగేళ్ల పాలన ఉన్న సమయంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏడాది లో హామీలో అమలు పర్చలేదని కొంత అసంతృప్తి ఉన్నా, అవి అమలయ్యాక పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. మరొక వైపు కూటమి నేతల మధ్య కీచులాటలు, తలెత్తిన విభేదాలు, టీడీపీలో నెలకొన్న ఆధిపత్య పోరు వంటి అంశాలను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా వ్యాఖ్యానించి ఉంటారని మరికొందరు అంటున్నారు. మొత్తం మీద జేసీ ప్రభాకర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ కష్టంగా ఉందని చెప్పి కూటమి పార్టీలను ఇరకాటంలో పడేసినట్లేనని పలువురు కామెంట్ చేస్తున్నారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

విజయవాడ, మే 28,

ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగా విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో మృతి

ఖమ్మం మే 27,

వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో మృతి చెందారు. కొద్దీ రోజులుగా అనారోగ్యంతో ఏఐజీ చికిత్స పొందుతున్న మదన్ లాల్, వైసీపీ నుండి 2014 లో వైరా నుండి ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. ఆతర్వాత కొద్దీ కాలానికి బీఆర్ఎస్ చేరారు. 2018, 2023 లో జరిగిన ఎన్నికల్లో వైరా నుండి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేసిన ఓటమి చెందారు. ప్రస్తుతం వైరా బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు. మదన్ లాల్ స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఈర్లపూడి గ్రామం. మదన్ లాల్ ఈర్లపూడి సర్పంచ్ గా పనిచేసి ఆతర్వాత వైసీపీలో చేరి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మదన్ లాల్ భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్యను మంజుల,మృగేందర్ లాల్,కుమార్తె మనీషాలక్ష్మి. కుమారుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ తమిళనాడు క్యాడర్, కోడలు కూడా ఐఏఎస్ అధికారి.

==============================

## కర్నూలు జిల్లాలో వజ్రాల వేట, రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

కర్నూలు, మే 28,

తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గిలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభించగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య

రాజన్న జిల్లా

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను ఈరోజు అతి కిరాతకంగా హత్య చేశారు. చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ,(60)అనే మహిళ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రధాన రహదారిపై అతి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయి నట్టు తెలిసింది, భూ తగాదాలే ఈ హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# టాటా మ్యాజిక్ వాహనం బోల్తా..ఆరుగురికి గాయాలు

దెందులూరు మే 27

దెందులూరు జాతీయ రహదారిలో దెందులూరు హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద టాటా మ్యాజిక్ వాహనాన్ని కంటైనర్ ఢీకొనడంతోఆ వాహనం బోల్తా పడి ఆరుగురు గాయాల పాలైన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వాహనంలో పదిమంది ప్రయాణిస్తూ ఉండగా వారిలో ఆరుగురు గాయాల పాలయ్యారు వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు. 108 సిబ్బంది క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స కోసం దెందులూరు పిహెచ్ సి కి తరలించారు.

# ఛలో బోరిగాం సభను విజయవంతం చేయాలి

నిర్మల్ మే 28,

బుద్ధ విగ్రహం తొలగించినందుకు నిరసనగా ఈనెల 30వ తేదీన నిర్మల్ జిల్లా ముధోల్ లో నిర్వహించనున్న చలో బోరిగాం బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు చలో బోరిగాం గోడ పత్రికను ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెలలో బుద్ధ జయంతి రోజున బోరిగాంలో ఉన్న స్థానికులు బుద్ధిని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తున్న నేపథ్యంలో కొందరు బిసి కూలానికి చెందిన వ్యక్తులు వచ్చి దళితులపై దాడులు చేసి బుద్ధుడు విగ్రహాన్ని ధ్వంసం చేశారని మండిపడ్డారు. బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు...

# హెచ్.కె పీఎంసీ పై అరోపణలు అసత్యం

హైదరాబాద్మే 28,

హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ ఉ హాస్పిటల్ చర్మ సంబంధిత చికిత్సలలో నాణ్యమైన సేవలు అందిస్తూ విశ్వసనీయ సంస్థగా ఎదిగింది. తెలంగాణలో ప్రారంభమైన ఈ క్లినిక్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరించి, అత్యాధునిక సదుపాయాలు, నిపుణుల సేవలతో పేషెంట్లకు ఉత్తమ సేవలు అందిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ, డైరెక్టర్లు కార్తీక్ పూత, హర్షిత అజ్మీరా నాయక్ హైదరాబాద్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిజాలు వెల్లడించారు. డెర్మటాలజిస్టులు, డాక్టర్లు, నర్సులు, సాంకేతిక నిపుణులను పరిచయం చేసి వారి సర్టిఫికెట్లను చూపించారు. పర్మినెంట్ మేకప్ టెక్నాలజీకి సంబంధించిన తాజా అభివృద్ధులను వివరించారు. పుకార్లను నమ్మకుండా, ఆసక్తి ఉన్నవారు క్లినిక్ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని చికిత్స పొందాలని సూచించారు. ఇదంతా హెచ్.కె పీఎంసీ నిబద్ధత, పారదర్శకతకు నిదర్శనమని తెలిపారు.

# కొండగట్టులో చెత్త చెదారంతో దుర్గంధ వాసన -నిర్లక్ష్యానికి నిదర్శనం చెత్త చెదారంతో ఉన్న క్యూ లైన్ దర్శనానికి వచ్చిన భక్తుల ఆవేదన

చొప్పదండి మే 28,

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా లక్షలాది భక్తుల దర్శనాలతో కాషాయ రంగుతో కళకళలాడుతుంది....ఎంతో లక్షలాదిమంది భక్తిప్రపత్తులతో నియమ నిబంధనలతో గుండంలో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారి దర్శనం కొరకు భక్తులు క్యూ లైన్ లో వేచి చూస్తుంటారు.. ఆలయం పరిసర ప్రాంతాలలో క్యూ లైన్ లలో చెత్త చెదారంతో దుర్గంధ వాసన వెదజల్లుతూ భక్తులకు అసౌకర్యంగా ఉందని పలువురు భక్తులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర రాష్ట్రాల నుండి మరియు తెలంగాణా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి లక్షలాది భక్తులు స్వామి వారి దర్శనం కొరకు వ్యయ ప్రయాసాలకు ఓర్చుకుని భక్తులు వస్తుంటారు..కోట్లాది రూపాయలు హుండీలో కానుకలు వస్తుంటాయి..కాని కనీసం పారిశుధ్యం.క్రమంగా లేదని కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ప్రతి సంవత్సరం ఇదే తంతుగా మారిన పట్టించుకునే నాథుడే లేడని భక్తులు అంటున్నారు.. కొబ్బరికాయలు అధిక ధరలకు అమ్ముతున్నారని పలువురు భక్తులు మీడియాకు తెలిపారు.దేశంలో కొండగట్టు ఆంజనేయస్వామికి మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయని కొండగట్టులో పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైన అధికారులు,పాలక వర్గాలలో లో మార్పు వచ్చి కొండగట్టు అభివృద్ధి పరచాలని భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# రక్తదానం చేసిన కడప జిల్లా టిడిపి అధ్యక్షులు

బ్రహ్మంగారిమఠం కడపలో మహానాడు సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ బ్లడ్ డోనేషన్ క్యాంపులో మొట్టమొదటి రక్తదాతగా పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు ఉ కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రక్తదాతగా గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు.సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి కార్యకర్త రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా నిలవాలని శ్రీనివాసరెడ్డి అన్నారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

నెల్లూరు, మే 27

క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డీఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్ల వెరిఫికేషన్లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్ వెరిఫికేషన్లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్ వెరిఫికేషన్లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారుల ధృవీకరణ జరిగేందుకు క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారు.డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్ల వాస్తవికతను రుజువు చేసే ఫాం?2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్?9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, (క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి?బి క్రీడాంశాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉ న్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్, వెయిట్లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

రాజమండ్రి, మే 28,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టికెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందని చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉ ండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించడంతో మరింత జటిలమయింది. .. తము వ్యాపారాలు చేసుకునే వారమని, ప్రభుత్వంతో ఏం సంబంధమని ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. కానీ అదే సమయంలో జనసేన నేతలు కూడా గతంలో పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వ హయాంలో తన సినిమా విడుదల చేసిన సమయంలో చేసిన కామెంట్లతో కూడిన వీడియోలను విడుదల చేస్తున్నారు.ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం ఏముందనేదానిని ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ముఖ్యమంత్రిని ఎందుకు కలవలేదంటూ సినీ పెద్దలను ప్రశ్నించడం ద్వారా కొంత నాలుక మడత వేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక చర్చలు జరపడానికి తాము సిద్ధమంటూ ప్రభుత్వం ప్రకటించినా ఎగ్జిబిటర్లు మాత్రం తమ సమస్య ప్రభుత్వం వద్ద లేదని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల వద్దనే ఉ ందని చెబుతున్నారు. ఈ థియేటర్ల బంద్ మెదలయ్యే అవకాశం పెద్దగా లేకపోయినా ఏపీ రాజకీయాలు మాత్రం ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ చుట్టూనే తిరుగుతున్నాయి.

# విశాఖలో హోప్ ఆన్ హోప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు

విశాఖపట్టణం, మే 27

విశాఖపట్నం వెళ్లాలనుకుంటున్నారా.. విశాఖ అందాలను ఒక్కరోజులో చుట్టిరావాలనుకుంటున్నారా.. అలాంటి వారికి గుడ్ న్యూస్. విశాఖకు వెళ్లే సందర్శకులతో పాటుగా, స్థానికులకు కూడా ఉపయోగకరంగా, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కీలక ఆలోచన చేస్తోంది. విశాఖలో హోప్ ఆన్ హోప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను నడిపే ఆలోచన చేస్తోంది. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సుల్లో కొనుగోలు కోసం జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.విశాఖపట్నం వాసులకు, అలాగే విశాఖను సందర్శించే టూరిస్టులకు డబుల్ ధమాకా.. త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులు విశాఖ వీధుల్లో చక్కర్లు కొట్టనున్నాయి. విశాఖపట్నంలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి, అలాగే పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు గానూ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్.. హోప్ ఆన్ హోప్ ఆఫ్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తోంది. పర్యాటకులతో పాటుగా స్థానికులకు కూడా సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ఆలోచన చేస్తోంది. అందులో భాగంగా విద్యుత్తుతో నడిచే రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఇందులో ఒకటి ఎయిర్ కండిషన్ కాగా.. మరొకటి నాన్ ఏసీ డబుల్ డెక్కర్ బస్సు. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసేందుకు జీవీఎంసీఎస్సీఎల్ ప్రతిపాదనలను కోరుతోంది.ఈ రెండు డబుల్ డెక్కర్ బస్సులను విశాఖపట్నంలోని అన్ని ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల మీదుగా నడపనున్నారు. పర్యాటక శాఖ భాగస్వామ్యంతో కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాలని జీవీఎంసీ ఆలోచిస్తోంది. విశాఖలోని ముఖ్యమైన ప్రదేశాలను చుట్టేసేలా ఈ బస్సులను తీసుకువస్తే పర్యాటకులకు మరింత అనుకూలంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఒక్కరోజులోనే విశాఖలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను చుట్టేయాలనుకునేవారికి ఈ హోప్ డబుల్ డెక్కర్ బస్సులు అనుకూలంగా ఉంటాయి. తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతమైన ప్రయాణంతో విశాఖ అందాలను ఆస్వాదించవచ్చు. అలాగే అటు స్థానికులకు కూడా ఉపయోగపడతాయి.హోప్ ఆన్ హోప్ ఆఫ్ విధానం వలన ప్రయాణికులు ఒకసారి బస్సు ఎక్కి తమకు ఇష్టమైన ప్రదేశంలో దిగొచ్చు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించిన తర్వాత.. ఆ వెనుక వచ్చే బస్సులో తిరిగి ప్రయాణించే వీలుంటుంది. దీంతో తమకు ఇష్టమైన చోట దిగి.. మళ్లీ వెనుక వచ్చే బస్సులో ఖర్చు లేకుండా ప్రయాణించే వీలును ఈ హోప్ ఆన్ హోప్ ఆఫ్ విధానం కల్పిస్తుంది. ఇక ఈ బస్సులు విద్యుత్ ఆధారంగా నడుస్తాయి. దీంతో పర్యావరణ కాలుష్యం ఉండదని అధికారులు చెప్తున్నారు. డబుల్ డెక్కర్ బస్సులు కావటంతో బస్సులో ప్రయాణిస్తూ అద్దాల మధ్య నుంచి విశాఖ అందాలను వీక్షించే అవకాశం కలుగుతుంది. ఈ బస్సులు అందుబాటులోకి వస్తే విశాఖలో ప్రైవేట్ వాహనాల వినియోగం తగ్గించేందుకు ఉ పయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు,విశాఖపట్నానికి మనదేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా సందర్శకులు వస్తుంటారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ బస్సులను తేవాలని జీవీఎంసీ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ బస్సులను ఆర్కే బీచ్, తొట్లకొండ, బీయూ– 142 , రుషికొండ బీచ్, తెన్నేటి పార్క్, కైలాసగిరి, సింహాచలం ఆలయం, భీమిలి బీచ్ నడిపే ఆలోచనలో ఉన్నారు. పర్యాటకులకు ఆ ప్రాంత విశేషాలను వివరించేందుకు గైడ్ లేదా ఆడియో, వీడియో ప్రజెంటేషన్ ఏర్పాటు చేయనున్నారు. మొత్తానికి ఈ హోప్ ఆన్ హోప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వస్తే ఒక్క టికెట్తో విశాఖలోని ప్రముఖ ప్రాంతాలను అన్నింటినీ చుట్టేసిరావచ్చు

# నక్సలైట్ల పేరిట బెదిరింపు

మేడ్చల్ మే 27

జీడిమెట్ల పియస్ పరిధిలోని షాపూర్ నగర్ లో నక్సలైట్ల కదలికలు కలకలం రేపాయి. స్థానికంగా వుంటున్న నేత కూన రాఘవేంద్ర గౌడ్ అర్ధరాత్రి మాస్క్ తో ఒక వ్యక్తి ప్రవేశించి తులసీ మొక్కను ధ్వంసం చేసాడు. తరువాత ఒక లెటర్ లో మేము నక్సలైట్స్, మాకు 50లక్షల రుపాయలు ఇవ్వాలని లేని పక్షంలో, మీ కొడుకును తులసీ మొక్కను పీకేసినట్లు లేపేస్తామని బెదిరింపు లేఖను "ఎర్రటవల్" లో చుట్టి కార్ పై పెట్టి వెళ్లిపోయాడు. బాధితుడు లేఖతో వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు.

# వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి

నరసాపురం మే 27

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి నెలకొంది అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గోదావరి తీరాన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పట్టణ ప్రముఖులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేసి మెడిటేషన్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు నిత్యం వ్యాయామం వల్ల ఒత్తిడిని అధిగమించి ఒత్తిడిని సైతం చెక్ పెట్టవచ్చున్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లాలో కనీసం 10 లక్షల మంది యోగలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేదాలు పాల్గొన్నారు

# టీఎఫ్సీసీ ప్రతినిధులతో కేంద్ర మంత్రి జితేన్ రామ్ మాంజీ భేటీ

హైదరాబాద్ మే 27

తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కేంద్ర మంత్రి జితెన్ రామ్ మాంజీ సమావేశం అయ్యారు. హైదరాబాద్ టూరిజం ప్లాజాలో నిర్వహించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో కేంద్రమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధానంగా ఎంఎస్ ఎంఈ సెక్టార్ లో ట్రేడర్స్, టెక్స్ టైల్ ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రికి ఛాంబర్ ప్రతినిధులు వివరించారు. ఫెడరేషన్ తరపున ఇంటరాక్షన్ సమావేశంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ తరహాలో ట్రేడర్స్ కి కూడా సబ్సిడీ బ్యాంక్ రుణాలు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. జీఎస్టీ స్లాబుల విషయంలో కూడా 5 శాతం చేయాలని కోరామన్నారు..ఆన్ లైన్ ద్వారా మీడియం స్మాల్ ట్రేడర్స్ నష్టం జరుతుంది.. వారి కోసం ఓ పాలసీ రూపొందించాలని కోరుతున్నారు. ఈ అంశాల పై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పేర్కొన్నారు

# గంజాయి కి డబ్బులు లేక బైకులు చోరీ

హైదరాబాద్ మే 27

జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను కేపీహెచ్బీ పోలీసులు పట్టుకున్నారు. వెస్ట్ గోదావరి కి చెందిన దామోదర్, ఈస్ట్ గోదావరికి చెందిన సిద్ధూ అరెస్ట్ అయ్యారు. గంజాయి కి బానిసైన ఇద్దరు యువకులు, గంజాయి కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక బైకులు చోరీ.. వాటిని అమ్మిన డబ్బులతో గంజాయి కొంటున్నారు. కేపీహెచ్బీ లో ఐదు, మియాపూర్ లో ఒక బైక్ చోరీ చేసినట్లు గుర్తించారు. కెపిహెచ్బి పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్ కి తరలించారు.

# కడప గడ్డపై మహానాడు హాజరయిన మాజీ మంత్రి దేవినేని

కడప మే 27

తొలిరోజు మహానాడుకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు హాజరైయారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని మహానాడు సభకు హాజరైయారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాక ముందు అంటే.. 1982లో ఏప్రిల్ 10, 11వ తేదీలలో హైదరాబాద్లోని నిజాం కాలేజ్ గ్రౌండ్స్లో ఈ మహానాడు సభను తొలిసారిగా నిర్వహించారు. అదే ఏడాది 1982, మే 27, 28 తేదీలలో తిరుపతి త్యాగరాజ మండపంలో మహానాడు పేరుతో మరో సభను నిర్వహించారు. అయితే మహానాడును పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ జన్మదినం మే 28వ తేదీన నిర్వహించాలని పార్టీలోని పెద్దలు నిర్ణయించారు. దీంతో ఆ ప్రాతిపదికగా ఈ మహానాడును నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికలలో కూటమి ఘన విజయం సాధించింది. దీంతో సీఎంగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. దాంతో అధికారిక హోదాలో 2025 టీడీపీ మహానాడు .. అది కూడా వైఎస్ జగన్ సొంత ఇలాకా కడపలో నిర్వహిస్తున్నారు. మే 27, 28 తేదీలలో ప్రతినిధులతో సభలు.. అలాగే మే 29వ తేదీన అంటే చివరి రోజు.. నిర్వహించే సభకు దాదాపు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

=========================బీబీబీ

# యోగాంధ్ర లక్ష్యం.. ప్రతి ఒక్కరికీ యోగ ప్రయోజనాలు దక్కేలా చూడడమే.

రాజమహేంద్రవరం

డచ్ కాలం నాటి చారిత్రక నిర్మాణాలు ఓవైపు..చరిత్రకు సాక్షిభూతంగా నిలిచిన ఏళ్ల నాటి వృక్షాలు మరోవైపు..మనసుకి ఆహ్లాదం కలిగించే కమనీయ ఉద్యానవనాలు ఇంకోవైపు. వీటి నడుమ భానుని ప్రభాత కిరణాల వెలుగులో, జీవ వైవిధ్య పురస్కారం పొందిన రాజమహేంద్రవరంలోని కేంద్రకారాగరంలో యోగాంధ్ర రాష్ట్రస్థాయి కార్యక్రమం అద్భుతంగా జరిగింది. కారాగారాలు (ప్రిజన్స్) అనే ఇతివృత్తంతో చేపట్టిన ఈ యోగా సాధనలో కేంద్రకారాగారంలోని 1300 మంది ఆశ్రమ వాసులు సహా దాదాపు 1500 మంది యోగ సాధన చేశారు. రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ విశిష్ట అతిథిగా, శాసన పరిషత్ (కౌన్సిల్) సభ్యులు సోము వీర్రాజు, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, సంయుక్త కలెక్టర్ జి. చిన్న రాముడు, జైలు పర్యవేక్షణ అధికారి రాహుల్ అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో గిన్నిస్ రికార్డు గ్రహీత కె.ఎల్. వి.శ్రీధర్ రెడ్డి ఆశ్రమ వాసులచే యోగాసనాలు వేయించారు. అత్యంత సంక్లిష్టమైన గండభేరుండాసనం, ఊర్ధ్వ కుక్కుటాసనం, బ్రహ్మాస్త్రాసనం, కైలాసాసనం, మలయాసనం, సుగ్రీవాసనం వంటి ఆసనాలను ఆయన కుమారుడు, ఎస్.కె.వి.టి ప్రభుత్వ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి అయిన కార్తీక్ రామచంద్ర రెడ్డి అద్భుతంగా ప్రదర్శించారు. ఒక ఆసనం నుంచి మరొక ఆసనానికి సెకన్ల వ్యవధిలోనే మారి అందరిని అబ్బురపరిచారు. అతిథుల ప్రశంసలు అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ప్రధానమంత్రి విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ నేపథ్యంలో నెలరోజులపాటు యోగా ఆవశ్యకతను వివరిస్తూ వివిధ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా యోగాభ్యాసన చేస్తున్నారని,వారి మార్గదర్శకత్వంలో యోగాంధ్ర కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. జూన్ 15వ తేదీన తిరుపతిలో సినిమా రంగ ప్రముఖులతో (సెలబ్రిటీలు) ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ లో 1,23,000 మందితో యోగా సాధన చేసి నెలకొల్పిన రికార్డును అధిగమించాలన్న సంకల్పంతో విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో యోగా దినోత్సవం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఇది రికార్డుల కోసం చేపట్టిన కార్యక్రమం కాదని, మానసిక శారీరక ఆరోగ్యానికి యోగ దోహదపడుతుందనే సందేశం ప్రతి ఒక్కరికి చేర్చి, వారు యోగ సాధన చేసేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలియజేశారు. యోగాను జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలని,ప్రజలంతా యోగాభ్యాసం చేయాలని మంత్రి కోరారు.

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ .. యోగ సాధన ఒక రోజుతో పూర్తి కాదని ఇది నిరంతర ప్రక్రియని, ప్రతి ఒక్కరూ యోగ ప్రయోజనాలు పొందాలి అనే ఉద్దేశ్యం తో నెల రోజులపాటు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఐదు రోజులపాటు ప్రధాన శిక్షకులకి (మాస్టర్ ట్రైనర్స్) శిక్షణ ఉ ంటుందని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ర్యాలీలు,పోటీలు నిర్వహిస్తారని తెలియజేశారు. యోగ ఒక మతానికి సంబంధించినది కాదని,ఇది శరీరాన్ని, మనసుని సమన్వయపరిచే ప్రక్రియని వివరించారు. యోగాను ఆరోగ్య శాఖకో, యోగా సంఘాలకో సంబంధించిన వ్యవహారంగా చూడరాదని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా యోగా సాధన చేయాలని సూచించారు.

శాసన పరిషత్ (కౌన్సిల్) సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ... యోగా అనేది ఋషులు ప్రవచించిన విద్య అని, వేల సంవత్సరాల నుంచి భారతదేశంలో యోగ సాధన చేస్తున్నామని తెలియజేశారు. భారతదేశం ప్రపంచానికి మార్గదర్శి, తత్వవేత్త (గైడ్ ఉ ఫిలాసఫర్) అని, ఏనాటికైనా భారత్ "విశ్వ గురు" స్థానాన్ని అలంకరించాలని ఆకాంక్షించారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం సరిగా ఉంటుందని, తద్వారా వైద్యంపై ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని, దీనిని గ్రహించే స్వచ్ఛభారత్, స్వచ్ఛ్ ఆంధ్ర వంటి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ఈ యోగాంధ్ర కూడా అదే కోవలోకి వస్తుందని యోగా సాధన తో మానసిక, శారీరక ఆరోగ్యం పొందవచ్చని వివరించారు. అయ్యంగార్ వంటి వారు అంతర్జాతీయ స్థాయిలో యోగా బోధన చేశారని చెప్పారు. ఆశ్రమ వాసుల్లో కొందరు యోగా శిక్షకులుగా మారాలని, నిరంతరం యోగ సాధన చేయాలని ఆయన సూచించారు. అమరావతికి ప్రధాని నరేంద్ర మోది వచ్చినప్పుడు యోగ, ధ్యానం గురించి పేర్కొంటూ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు విశాఖపట్నం వస్తున్నానని చెప్పారని, ఆ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

అంతకుముందు కారాగార ఆశ్రమ వాసులు పండించిన కూరగాయలు, తయారుచేసిన బీరువాలు, ర్యాక్ లు, మేజా బల్లలు (టేబుల్స్), కుర్చీలు, పుస్తకాలు, షర్టులు ప్యాంట్లు, చీరలు, బెడ్ షీట్లు వంటి వాటిని పర్యవేక్షణ అధికారి రాహుల్ అతిథులకు చూపించారు. కొన్ని వస్త్రాలను రాష్ట్రంలోని ఇతర జైళ్ళకు ఇక్కడి నుంచే సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. ఎక్కువ సంఖ్యలో ఆర్డర్లు ఇస్తే పాఠశాల ఏకరూప దుస్తులు (స్కూల్ యూనిఫామ్ లు) సహా ఇతర దుస్తులు కుట్టి ఇస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్పత్తులు కారాగారం వెలుపల గల విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉంచామని చెప్పారు.

ఈ యోగా సాధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్ రాహుల్, అదనపు ఎస్పీ రమేష్ బాబు , జిల్లా రెవెన్యూ అధికారి టి . సీతారామ మూర్తి, సెంట్రల్ జైలు అధికారులు బి. రత్న రాజు, ఆర్. శ్రీనివాసులు, జిల్లా ఆయుష్ వైద్యులు కే రమేష్, రాష్ట్రపతి అవార్డ్ పురస్కార గ్రహీత, సెంట్రల్ జైలు ఉపాధ్యాయులు కే. శ్రీనివాస రావు, యోగాంధ్ర జిల్లా సమన్వయ కర్త పి. కేజియ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె వెంకటేశ్వర రావు, యోగా గురువు కే ఎన్ వి శ్రీధర్ రెడ్డి, మాస్టర్ కే.కార్తీక్, ఇతర జిల్లా అధికారులు, జైలు సిబ్బంది దుర్గా రమేష్, సురేష్, రమేశ్, రామారావు, తదుతరులు పాల్గొన్నారు.

# దేవినేని అవినాష్ స్థానంలో కేశినేని శ్వేత

విజయవాడ, మే 27 (

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత యాక్టివ్ కావాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కీలక నియోజకవర్గాల్లో ఇన్చార్జిలను మార్చాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. వచ్చేనెల 12 నాటికి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. అయితే ఈ ఏడాది కాలంలో చాలా నియోజకవర్గాల్లో పరిస్థితి సైలెంట్ గా ఉ ంది. అటువంటి చోట్ల కొత్త నాయకత్వాన్ని తేవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ముఖ్యంగా పార్టీలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా విజయవాడ నగరం విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలుస్తోంది. ముఖ్యంగా విజయవాడ తూర్పు నియోజకవర్గానికి కొత్త నేతను ఇన్చార్జిగా నియమిస్తారని సమాచారం. ఇప్పటికే దీనిపై ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని కుదిరితే ఒక ప్రకటన కూడా చేస్తారని సమాచారం.ప్రస్తుతం విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జిగా యువనేత దేవినేని అవినాష్ ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న గద్దె రామ్మోహన్ చేతులు ఓడిపోయారు. అయితే ఇక్కడ సరైన అభ్యర్థిని దించితే కానీ గద్దె రామ్మోహన్ కు చెక్ చెప్పలేమని భావిస్తున్నారు జగన్. అందుకే పార్టీలో కొత్త నేతను తెచ్చి బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారు. మాజీ ఎంపీ కేశినేని నాని కుమార్తె శ్వేతకు ఇక్కడ టికెట్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం నానితో పాటు ఆయన కుమార్తె క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల నాని వ్యవహార శైలి చూస్తుంటే ఆయన తిరిగి రాజకీయాల్లోకి రావడం ఖాయమని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన కుమార్తె శ్వేతతో వైసిపి నేతలు టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. 2021 మున్సిపల్ ఎన్నికల సమయంలో శ్వేత టిడిపి మేయర్ అభ్యర్థిగా బరిలో దిగారు. కానీ టిడిపిలో ఉన్న విభేదాలతో ఆమెకు మేయర్ పదవి రాకుండా పోయింది. కార్పొరేటర్ గా గెలిచిన ఆమె తండ్రి తో పాటే టిడిపికి గుడ్ బై చెప్పారు.2014, 2019 ఎన్నికల్లో కేశినేని నాని విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తీవ్ర మనస్తాపంతో రాజకీయాలనుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అయితే ఇటీవల సోదరుడు, విజయవాడ ఎంపీ కేసినేని చిన్నితో ఆయనకు వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో కేశినేని నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి నుంచి ఇప్పటికే సమాచారం వచ్చిందని.. పార్టీలోకి వస్తే శ్వేతకు విజయవాడ తూర్పు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే కేశినేని నాని మనస్సు బిజెపి వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఏకంగా శ్వేత కోసం దేవినేని అవినాష్ ను తప్పించేందుకు జగన్ నిర్ణయించుకోవడం విశేషం. అయితే బిజెపి కంటే వైసీపీలోకి వెళ్తే ఇప్పుడు ప్రాధాన్యం దక్కుతుందని కేసినేని ఫ్యామిలీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే కేశినేని ఫ్యామిలీ ఇవ్వడం ద్వారా.. విజయవాడలో పట్టు పెంచుకోవాలని జగన్ భావిస్తున్నారు. మరి అది ఎంతవరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి.

# సౌత్ కు పెద్ద దిక్కుగా పవన్

న్యూఢిల్లీ, మే 27,

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. జాతీయస్థాయిలో సైతం పవన్ ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారు. ఇదంతా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్ష గెలుపుతోనే సాధ్యమైంది. తాను గెలవడమే కాకుండా టిడిపి కూటమిని అధికారంలోకి తెచ్చారు పవన్. బిజెపిని టిడిపి తో జత కలిపారు. ఆ మూడు పార్టీల ఎంపీల బలంతో కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. సహజంగానే ఇది పవన్ కు మైలేజ్ ఇచ్చే అంశం కావడంతో.. ఆయన ప్రాధాన్యం పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఎనలేని గౌరవం ఇస్తున్నారు. ఏకంగా పవన్ కళ్యాణ్ ను భోజనానికి పిలిచారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మరోవైపు జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి.. ఏకాభిప్రాయ సాధనకు కూడా పవన్ కళ్యాణ్ ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రయోగించడం విశేషం. క్రమేపి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీకి రైట్ హ్యాండ్ గా మారిపోయారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.2024 ఎన్నికలకు ముందు జనసేన ఒక చిన్న ప్రాంతీయ పార్టీ. అంతకుముందు ఎన్నికల్లో ఒకే చోట గెలిచింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కళ్యాణ్ ఓడిపోయారు. అప్పటినుంచి పవన్ కళ్యాణ్ను నాయకుడిగా కూడా చూసేవారు కాదు ప్రత్యర్థులు. ఆపై జాతీయస్థాయిలో బిజెపి పెద్దలు లైట్ తీసుకున్నారు. కానీ 2024 ఎన్నికల్లో పవన్ మానియా పనిచేసింది. పవన్ కళ్యాణ్ కీ రోల్ ప్లే చేశారు. ఏపీలో టీడీపీ కూటమి, జాతీయస్థాయిలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అప్పటినుంచి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది. సనాతన ధర్మ పరిరక్షణ వంటి విషయంలో పవన్ దూకుడు వెనుక బిజెపి పెద్దలు ఉన్నారు అన్నది ఒక అనుమానం. పైగా హిందుత్వ వాదాన్ని బలంగా వినిపిస్తుండడంతో పవన్ కళ్యాణ్ ను ఒక తురుపు ముక్కగా వాడుకోవడం ప్రారంభించారు బిజెపి పెద్దలు. 2024 ఎన్నికల తరువాత.. చాలా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కూడా పవన్ కళ్యాణ్ బిజెపి తరఫున ప్రచారం చేశారు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు పాటుపడ్డారు. దీంతో బీజేపీ నేతలు పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు.ముఖ్యంగా ప్రధాని



మోదీపవన్ కళ్యాణ్ విషయంలో చూపే అభిమానం చాలా సందర్భాల్లో బయటపడింది. వాస్తవానికి 2024 ఎన్నికలకు ముందే బిజెపితో దోస్తీ కట్టారు పవన్ కళ్యాణ్. కానీ ఎన్నడూ ప్రధాని మోదీని కలిసి ప్రయత్నం చేయలేదు. అయితే ఆ ఇద్దరి నేతల మధ్య బంధం ప్రమాణ స్వీకార సమయంలో బయటపడింది. ప్రధాని మోదీ పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి తో కలిసి ప్రజలకు అభివాదం చేశారు. మరోసారి నీతి ఆయోగ్ సమావేశంలో.. పవన్ కాదు గన్ అంటూ ఆకాశానికి ఎత్తేశారు. మొన్నటికి మొన్న అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు హాజరయ్యారు ప్రధాని మోదీ. ఆ సమయంలో పవన్ ప్రసంగానికి ఫిదా అయ్యారు. ప్రసంగం తర్వాత ప్రత్యేకంగా పిలిచి అభినందించారు. సరదాగా చాక్లెట్ ను అందించి నవ్వులు పంచారు.ఎన్డీఏ పక్ష ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి సమావేశం ఢిల్లీలో జరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో ఎన్డీఏ పక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు సమావేశానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు గృహప్రవేశం ఉండడంతో.. కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కు ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తనతో కలిసి భోజనానికి ఆహ్వానించారు. పవన్ తో పాటు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే, అజిత్ పవర్లను ప్రధాని ఆహ్వానించడంతో వారు.. హాజరయ్యారు. మరోవైపు పవన్ తన ఎక్స్ ఖాతాలో నిజమైన హీరోతో కలిసి భోజనం చేశారంటూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానిని నిజమైన హీరో గా పోల్చడంతో.. పవన్ కళ్యాణ్ జాతీయస్థాయిలో కూడా ఆకర్షించగలుగుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రధాని మోడీకి కుడి భుజంగా మారిపోయారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జైల్లో ఖైదీలు... భార్యలతో పిక్నిక్...

జైపూర, మే 27, ( )రాజస్థాన్‌లోని జైపూర్ సెంట్రల్ జైలులోని రఫిక్ బక్రి, భన్వర్ లాల్, అంకిత్ బన్సాల్, కరణ్ గుప్తా అనే ఐదుగురు ఖైదీలు రెగ్యులర్‌గా జరిగే హాస్పిటల్ విజిట్ పేరుతో పిక్నిక్ వెళ్లారు. బ్రేక్ టైంలో వాళ్లు హోటళ్లకు సైతం వెళ్లారు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌తో చెట్టాపట్టాల్ వేసుకుని పోహా బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. ఎస్ఎంఎస్ ఆస్పత్రికి వెళ్లేందుకు మెడికల్ చెకప్ అప్రూవల్ తీసుకున్న ఆ నలుగురు ఆ తర్వాత జైలు అధికారులతో కుమ్మక్కై సిటీ అంతా చక్కర్లు కొట్టారు. సాయంత్రం 5.30 నిమిషాల వరకు ఖైదీల్లో ఒక్కరు కూడా జైలుకు తిరిగి రాలేదు. కేవలం ఒకే ఒక్క ఖైదీ మాత్రమే చెప్పినట్లు జైలుకు వచ్చాడు. ఇలా కొన్ని గంటలు బయట స్వేచ్ఛగా తిరిగేందుకు సదరు ఖైదీలు కానిస్టేబుళ్లకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున లంచం కూడా ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది.దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఐదుగురు కానిస్టేబుళ్లు, నలుగురు ఖైదీలు, నలుగురు బంధువులు సహా మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో రఫిక్ భార్య నార్కోటిక్స్ మత్తు పదార్థాలతో పోలీసులకు అడ్డంగా దొరికింది. ఎన్డీపీఎస్ చట్టం కింద ఆమెపై కేసు బుక్ చేశారు. అంకిత్, కరణ్ ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఓ హోటల్‌లో దొరికారు. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్‌గా పోహా తీసుకున్నారు. అంకిత్ గర్ల్‌ఫ్రెండ్ హోటల్‌లో రూమ్ బుక్ చేసినట్లు సమాచారం. హోటల్ వద్ద కరణ్ బంధువు మరొకరు 45 వేల నగదుతో దొరికాడు. అనేక మంది ఖైదీల ఐడీ కార్డులు అతడి వద్ద గుర్తించారు.ఖైదీల పిక్నిక్‌కు రూ.25 వేలు ఖర్చయ్యాయని, ఓ మధ్యవర్తి వారికి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీనియర్ అధికారి తెలిపారు. జైలు లోపల నుండే ఓ దోపిడీ దొంగ ఈ వ్యవహారానికి పథకం పన్నినట్లు జైలు వర్గాలు తెలిపాయి. జైపూర్ సెంట్రల్ జైలులో ఖైదీలు దొంగచాటుగా ఫోన్లు వాడుతున్నారని, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సహా పలువురు వీఐపీలకు జైల నుంచి 200కిపైగా ఫోన్ కాల్స్ చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. సవాయి మాన్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, జైపూర్ సెంట్రల్ జైలులో అవకతవకపై దర్యాప్తు, సోదాలు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# లయోలా కాలేజ్ మోసం చేసింది

అల్వాల్

విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి లయోలా కళాశాల యాజమాన్యం, ఉద్యోగ నియామక అధికారి మోసం చేశారంటూ విద్యార్థులు కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నకిలీ ఉద్యోగ నియామక పత్రాలను ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీ పూర్తికాక ముందే విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కన్సల్టెన్సీ నుండి వాట్సాప్ ద్వారా తమకు సందేశాలు పంపినట్లు విద్యార్థులు తెలిపారు. పది లక్షల రూపాయల చొప్పున ఒక్కో విద్యార్థి నుండి తీసుకుని విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తామని కళాశాల యాజమాన్యం కన్సల్టెన్సీ అధికారి చెప్పారని విద్యార్థులు తెలిపారు. వారు చెప్పిన విధంగానే మొత్తం ఐదు మంది విద్యార్థులు ఒక్కొక్కరు పది లక్షల రూపాయలను ఇచ్చినట్లు తెలిపారు. ఇంట్లో తమ తల్లుల బంగారాన్ని అమ్మి సైతం 10 లక్షల రూపాయలు జమ చేసి వారికి పంపినట్లు తెలిపారు. తీరా నకిలీ విదేశీ ఐడీని సృష్టించి నకిలీ ఉద్యోగ నియామక పత్రాలను అందజేసినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ఇదే విషయమై కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానాలు ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. గత మూడు నెలల నుండి ఉద్యోగాల విషయమై కళాశాలకు వచ్చి వెళ్తున్నప్పటికీ తమను పట్టించుకోకుండా తమపైనే పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారని కేసులు పెడుతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు విద్యార్థులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డబ్బులు తిరిగి ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. వెంటనే తమకు డబ్బులు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభాకర్‌రావుకు షాక్ ఇచ్చిన అమెరికా

హైదరాబాద్ మే 27, (

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు అమెరికాలో ఊహించని షాక్ తగిలింది. రాజకీయ శరణార్థిగా గుర్తించాలని 2024, నవంబర్ 29న ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తనపై రాజకీయ కక్షతో కేసు నమోదు చేసిందని, తనకు ఆశ్రయం కల్పించాలని ప్రభాకర్‌రావు వాదించినప్పటికీ, అమెరికా అధికారులు ఈ అభ్యర్థనను నిరాకరించారు. ఈ నిర్ణయంతో, అమెరికాలో చట్టబద్ధంగా నివసించే అవకాశాన్ని కోల్పోయిన ప్రభాకర్‌రావు, డిపోర్టేషన్ భయంతో ఉన్నారు. ఆయన పాస్‌పోర్టును భారత ప్రభుత్వం రద్దు చేయడంతో, అమెరికాలో ఆయన చట్టవిరుద్ధ స్థితిలో ఉన్నారు.తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో 2018?2023 మధ్య జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టించింది. ప్రభాకర్ రావు నేతృత్వంలోని ఎస్ఐబీ, విపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, ఉ న్నతాధికారులు, న్యాయమూర్తుల ఫోన్ కాల్‌లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యకలాపాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు కల్పించేందుకు జరిగినట్లు తెలంగాణ పోలీసులు ఆరోపిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సేకరించిన డేటాను నాశనం చేసేందుకు 42 హార్డ్ డ్రైవ్‌లను ధ్వంసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో డీఎస్పీ డి. ప్రణీత్ రావు, అదనపు ఎస్పీలు ఎన్. భుజంగ రావు, ఎం. తిరుపతన్న, మాజీ డీసీపీ పి.రాధాకిషన్ రావు, ఒక మీడియా ఎగ్జిక్యూటివ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. 2024 మార్చి 11న అమెరికాకు పారిపోయినట్లు పోలీసులు నమ్ముతున్నారు. ఆయనపై ఇంటర్‌పోల్ 2024 మార్చి 10న రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది, దీని అమలును అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ వేగవంతం చేస్తోంది. తెలంగాణ పోలీసులు అమెరికా ఎంబసీ సహాయంతో ఆయన డిపోర్టేషన్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు కావడంతో, ఆయన అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉన్నారని, ఇది డిపోర్టేషన్ ప్రక్రియను సులభతరం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

అమెరికా అధికారులకు తెలంగాణ పోలీసులు ఈ కేసు వివరాలతో కూడిన నివేదికను సమర్పించారు, దీనిలో ఆయనపై ఉన్న ఆరోపణలు, ఆధారాలు వివరించారు.ప్రభాకర్ రావు 2025 జూన్ 20 నాటికి నాంపల్లి కోర్టులో హాజరు కావాలని తెలంగాణ కోర్టు ఆదేశించింది. ఒకవేళ ఆయన హాజరు కాకపోతే, ఆయనను ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశం ఉంది, దీని ఫలితంగా ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఈ హెచ్చరికను ఆయన ఇంటి తలుపుపై అతికించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో, ప్రభాకర్ రావు తెలంగాణ హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ కోసం దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది, దీని తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అరెస్టు అనివార్యమని ప్రభుత్వ న్యాయవాదులు వాదించారు, ఎందుకంటే ఆయన విచారణ ఈ కేసు లోతులను వెలికితీసేందుకు కీలకం.

తెలంగాణలో రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది, ఎందుకంటే ఇది మాజీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగ ఆరోపణలను లేవనెత్తింది. ప్రభాకర్ రావు తనపై రాజకీయ కక్షతో కేసు నమోదైందని వాదిస్తున్నప్పటికీ, పోలీసులు ఆయన నేతృత్వంలో జరిగిన అక్రమ సర్వైలెన్స్‌కు సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఈ కేసులో అరెస్టయిన ఇతర అధికారుల వాంగ్మూలాలు ప్రభాకర్ రావు ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అమెరికా ఆశ్రయ దరఖాస్తు తిరస్కరణ, పాస్‌పోర్టు రద్దు ఆయన ఎదుర్కొంటున్న చట్టపరమైన ఒత్తిడిని మరింత పెంచాయి. అంతర్జాతీయ సహకారంతో ఆయనను భారత్‌కు తీసుకురావడం విజయవంతమైతే, ఈ కేసు తెలంగాణ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపవచ్చు.

## 20 కడప మహానాడులో అతిధులను పలకరించనున్న గోదావరి ఆవకాయ ఘాటు

కడప మే 27, (

కడప టీడీపీ మహానాడు లో గోదావరి ఆవకాయ అతిధులను పలకరించాయి. ఇందుకోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ట్రక్కుల్లో కడపకు వేలాది పచ్చడి మామిడికాయలు తరలివెళ్లాయి. కొత్త అవకాయను సిద్ధం చేయటానికి మామిడి ముక్కలు కొట్టే వారిని, పచ్చడి పెట్టే వారిని సైతం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి దెందులూరు నుంచి కడపకు దెందులూరు ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. మహానాడు శిబిరం వద్ద ప్రారంభమైన కొత్త అవకాయ వంటకం ఏర్పాట్లను చింతమనేని స్వయంగా పర్యవేక్షించారు. కొత్త ఆవకాయ వంటకంలో చింతమనేని తో పాటు తాము సైతం అంటూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శ్రీ రాధాకృష్ణ చేయి కలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వంటకాల తయారీ, నాణ్యత, వడ్డింపు అంశాలను పర్యవేక్షించే భోజనాల నిర్వహణ కమిటీలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు పార్టీ అధిస్థానం బాధ్యతలు అప్పగించింది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

తిరుమల మే 27

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంగళ వారం ఉదయం సుప్రభాత సేవలో స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా?.ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మహానాడు కావడంతో తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ విజయాన్ని అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

## బీజేపీ కార్పోరేటర్ ఇంటి ముందు ధర్నా

మేడ్చల్ మే 27

అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారంటూ రామంతాపూర్ ఇందిరా నగర్ లో రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఇంటి వద్ద బాలకృష్ణ నగర్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. తమ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ అభివృద్ధికోసం 72లక్షల రూపాయల పనులు సాక్షన్ అయితే ఆ పనులను స్థానిక బీజేపీ కార్పొరేటర్ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఇంటి వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ లోని బాలకృష్ణ నగర్ కు డ్రైనేజీ లైన్ లేనందున స్థానిక కార్పొరేటర్ నుండి మొదలు సీఎం, పీఎం, రాష్ట్రపతి వరకు సమస్యను తీసుకెళ్ళమని, సమస్యను గుర్తించి 72లక్షల పనులు సాంక్షన్ అయ్యాయి. కానీ స్థానిక బీజేపీ కార్పొరేటర్ ఆ పనులను అడ్డుకుంటున్నారని అందుకే కార్పొరేటర్ ఇంటి వద్ద నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. బీజేపీ యువ మోర్చా నేతలు కూడా బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నాకి దిగారు.. కార్పొరేటర్ గెలువు కోసం కృషి చేసినందుకు మా అభివృద్ధి పనులను అడ్డుకుంటారా అంటూ ఆ కాలనీవాసులతో పాటు, యువమోర్చా బిజెపి నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..

## నాలుగు మృతదేహాలు లభ్యం.. కొనసాగుతున్న గాలింపులు

అంబేద్కర్ కోనసీమ మే 27

ముమ్మిడివరం (మం) కమినిలంక వద్ద సోమవారం న్న గోదావరిలో గల్లంతైన 8 మంది యువకుల్లో మరో ముగ్గురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. ఇప్పటివరకు నలుగురు మృతదేహాలు వెలికితీసారు. మంగళవారం ఉదయం రాజేష్, తర్వాత మహేష్ , క్రాంతి, పాల్ నలుగురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. మిగిలిన నలుగురి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, స్థానికులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## జగన్ ఒక చచ్చిన పాము

అనంతపురం మే 27

జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నేటి నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయుతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని.. అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత స్థాయి కూడా లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పార్టీకి తలనొప్పిగా మారిన లాలు కొడుకు

పాట్నా, మే 27, (

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హోలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హోలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న జి ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నోటీసులు

సూర్యాపేట

కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు , సిరిసిల్ల క్యాంప్ కార్యాలయం పై దాడి ఘటన పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ కి నోటీసులు. అవినీతితో తమ ప్రతిష్ట దిగజారిందని బీఆర్ఎస్ పై కేసులు పెట్టి కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది. . ఈడీలో సీఎం పేరు పెట్టినందుకు మోదీ కాళ్ళు పట్టుకునేందుకు నీతి ఆయోగ్ కి వెళ్లారు. గతంలో బహిష్కరించి ఇప్పుడెందుకు వెళ్లారో ఆంతర్యం చెప్పాలి. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారు. తమ అవినీతి పై దృష్టి మరల్చేందుకే మీడియాలో మా పై కథనాలు. కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు. కేటీఆర్ విదేశాల్లో జరిగే కార్యక్రమాలకు వెళ్ళకుండా చేయాలనే నోటీసుల కుట్ర. నోటీసుల పేరుతో కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తుందని అన్నారు.

అన్ని రంగాల్లో విఫలమై కాంగ్రెస్ నవ్వుల పాలౌతోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల శాపనార్థాలు వింటే కాంగ్రెస్ నేతలు గుండె పగిలి చస్తారు. ప్రజల్లో పలుచనైన కాంగ్రెస్ మీడియాలో సెన్సేషన్ కావాలని చూస్తున్నారు. ప్రతిపక్షాల పై కేసులు మాని రైతు సమస్యలు , తెలంగాణ నీటి హక్కుల దోపిడీ పై దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయం. కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

సిరిసిల్లలో కేటీఆర్ క్యాంప్ పై దాడి చేయడం చిల్లర పని. ప్రోటోకాల్ పని అధికారులు చూస్తారు కేటీఆర్ కి ఎం పని. సీఎం ఫోటోల పేరుతో హింసకు పాల్పడాలని చూశారు. కేసీఆర్ సైన్యాన్ని బయపెట్టడం ఎవరి తరం కాదు. మీ నాయకులనే ముప్పుతిప్పలు పెట్టి తెలంగాణ తెచ్చినోళ్లం మీరెంత అని అన్నారు.

## వ్యూహామా... వ్యూహాత్మకమా...

హైదరాబాద్, మే 27

కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో అంతర్గత సంక్షోభం తీవ్రమవుతున్న తరుణంలో, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మౌన వ్యూహాన్ని అవలంబిస్తున్నారు. కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి. కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా, ఆమెకు వ్యతిరేకంగా కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ సందర్భంలో కేసీఆర్ కామ్ అవడం పార్టీ భవిష్యత్తుపై సందేహాలను రేకెత్తిస్తోందిమే 2, 2025న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఆరు పేజీల లేఖ ఇటీవల బహిర్గతమై తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఈ లేఖలో కవిత, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ వెండి జూబిలీ సభలో కేసీఆర్ ప్రసంగం "పంచ్" లేకుండా ఉందని, బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాత్రమే విమర్శించారని, ఇది పార్టీ బీజేపీతో జట్టు కడతుందనే అనుమానాలకు దారితీసిందని పేర్కొన్నారు. అలాగే, 42% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ బిల్లు, ఉర్దూ భాషను ప్రస్తావించకపోవడం వంటి అంశాలపై కేసీఆర్ నిశ్శబ్దం వహించారని విమర్శించారు. పార్టీ నాయకులు, క్యాడర్‌కు కేసీఆర్ అందుబాటులో లేరని, ఇది పార్టీలో అసంతృప్తిని పెంచుతోందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖ బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలను బహిర్గతం చేసింది. ఆమె విమర్శలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు కాక, పార్టీ క్యాడర్, నాయకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ లేఖ లీక్ కావడం వెనుక "పార్టీలోని కొందరు రహస్య శత్రువులు" ఉన్నారని కవిత ఆరోపించడం బీఆర్ఎస్‌లో ఖండనలు, అనుమానాల సంస్కృతిని సూచిస్తుంది. ఈ ఘటన పార్టీలో నాయకత్వ సంక్షోభం, వారసత్వ రాజకీయాలపై చర్చను రేకెత్తించిందికేసీఆర్ రాజకీయ జీవితంలో మౌనం ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉంది. గతంలో ప్రభుత్వ వ్యవహారాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, ఆయన మౌనంగా ఉండి, సమయం గడిచిన తర్వాత నిర్ణయం తీసుకుని, అందరూ దాన్ని అంగీకరించేలా చేశారు. అయితే, ప్రస్తుతం బీఆర్ఎస్‌లోని అంతర్గత సంక్షోభం, కవిత లేఖ వివాదంలో ఈ మౌనం పనిచేస్తుందా అన్నది ప్రశ్న. కేసీఆర్ ఈ విషయంలో బహిరంగంగా స్పందించలేదు, పార్టీ నాయకులైన కేటీఆర్, హరీశ్‌రావులను కూడా స్పందించవద్దని సూచించినట్లు తెలుస్తోంది. కవితను కలిసి మాట్లాడే విషయంలోనూ ఆయన తటపటాయిస్తున్నారని సమాచారం. కవిత విషయంలో కేసీఆర్ "వేచి చూద్దాం" వైఖరిని అవలంబిస్తే, అది పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. ఈ మౌనం బీఆర్ఎస్‌ను మరింత బలహీనపరచవచ్చని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.కవిత లేఖలో బీజేపీపై కేసీఆర్ మృదు వైఖరిని విమర్శించడం, ఆమె ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరు నెలలు తీహార్ జైలులో గడపడానికి బీజేపీని బాధ్యులను చేయడం గమనార్హం. ఆమె ఈ లేఖను పార్టీ క్యాడర్, ప్రజల ఫీడ్‌బ్యాక్‌గా వర్ణించినప్పటికీ, దీని లీక్ వెనుక పార్టీలోని కొందరు "రహస్య శత్రువులు" ఉన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో కవితకు మద్దతుగా కొందరు ప్రచారం చేస్తుండగా, మరికొందరు ఆమెకు కేసీఆర్ కుమార్తెగా తప్ప సొంత గుర్తింపు లేదని, ఆమె సొంత పార్టీ పెడితే కార్పొరేటర్‌గా కూడా గెలవలేరని విమర్శిస్తున్నారు. కవిత లేఖ వెనుక ఆమె ఉద్దేశం పార్టీలో సంస్కరణలు తీసుకురావడమా లేక నాయకత్వంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడమా అన్నది స్పష్టంగా తెలియదు. ఆమె "కేసీఆర్ నాయకత్వమే బీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం" అని పేర్కొనడం ద్వారా తన విధేయతను చాటినప్పటికీ, లేఖ లీక్ వివాదం ఆమె రాజకీయ భవిష్యత్తుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొందరు ఆమె సొంత పార్టీ స్థాపించవచ్చని, మరికొందరు ఆమెపై పార్టీ నుండి సస్పెన్షన్ విధించే అవకాశం ఉందని ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు.బీఆర్ఎస్ ఇప్పటికే రాజకీయంగా బలహీనమైన స్థితిలో ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్ కోల్పోవడం ద్వారా పార్టీ గత వైభవాన్ని కోల్పోయింది. ఈ తరుణంలో కవిత లేఖ వివాదం పార్టీలోని అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేసింది. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు ఉన్నాయి. ఈ క్రమంలో కవిత సొంత పార్టీ పెడితే, అది బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించవచ్చు. ఆమె రాజకీయ ప్రభావం సీమితంగా ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ క్యాడర్‌లో ఆమెకు కొంత మద్దతు ఉంది. ఈ విభేదాలు పార్టీని మరింత బలహీనపరిచి, కాంగ్రెస్, బీజేపీలకు ప్రయోజనం చేకూర్చవచ్చు. కేసీఆర్‌కు కుటుంబం, పార్టీ మధ్య సమతుల్యత సాధించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆయన మౌన వ్యూహం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైతే, బీఆర్ఎస్ మరింత పతనం దిశగా సాగవచ్చు

## తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యానికి మారు పేరు సురవరం ప్రతాపరెడ్డి నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించారు. ప్రతాపరెడ్డి తండ్రి చిన్నతనం లోనే మరణించారు. అతను చిన్నాన్న రామకృష్ణారెడ్డి వద్ద పెరిగి ఎబియం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. చదివాడు. 1916లో మరదలు పద్మావతిని వివాహం చేసుకున్నాడు. సంతానం పదిమందికాగా, ఇద్దరు కుమారులు విగతజీవులు. నలుగురు కుమారులు, నలుగురు పుత్రికల సంతానం. సురవరం ప్రతాపరెడ్డి తన చదువు పూర్తికాగానే హైదరాబాద్ కొత్వాల్‌గా వున్న రాజబహదుర్ వేంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలోని రెడ్డి హాస్టల్‌కు అతను కోరికపై వచ్చాడు. ఇక్కడ అతను పనిచేసిన దశాబ్ది కాలంలో రెడ్డి హాస్టల్ నిర్వహణను ఒక విద్యాలయంగా తీర్చిదిద్దాడు. నాటి నైవాసిక విద్యార్థులలో దేశభక్తి బీజాలను నాటారు. 1924 ప్రాంతంలో ఈ హాస్టల్ వదాన్యుల సహకారంతో స్థాపించబడింది. ఆ విధంగా హైదరాబాద్‌లో రెడ్డి సాంఘిక సేవా జీవితం పునాదులు వేసింది. మద్రాస్ కళాశాలలో చదువుతున్నప్పుడే నాటి జాతీయ ఉద్యమ ప్రభావం అతనుపై పడింది. నిజాం రాష్ట్రాంధ్ర దుస్థితి రూపురేఖలను మార్చాలన్న తపన ఆనాటి నుండే సురవరం మనస్సులో నాటుకొని పోయింది. హాస్టల్ కార్యదర్శిగా వచ్చాక, వేయి గ్రంథాలున్న హాస్టల్ లైబ్రరరీని 11వేల గ్రంథాల వరకు పెంచి, విద్యార్థులలో భాషాభివృద్ధికి కృషి చేశాడు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ, తిరువాన్‌కూరులో బి.ఎల్ చదివాడు. కొంతకాలం పాటు న్యాయవాద వృత్తి నిర్వహించాడు. అనేక భాషలు అభ్యసించిండు. మంచి పండితుడు. 1926లో అతను నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో మైలురాయి. గోలకొండ పత్రిక సంపాదకీయాలు నిజాం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించినయి. నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన పెట్టిండు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించిండు. అది మరింత సమస్యగా ఆనాటి ప్రభుత్వం భావించింది. ఆయన పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమము ఇతని ఇతర ముఖ్య రచనలు. నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడు .జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. తెలుగుజాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు లభించింది. న్యాయవాదిగా అతను జీవితం ప్రారంభించి, రచయితగా, కార్యకర్తగా, సంపాదకుడుగా జీవితం సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో ముద్రవేసుకున్నాడు. 1953 ఆగష్టు 25న అతను దివంగతుడైనారు.

# ఇక మంచిర్యాలకు పరుగులు..

అదిలాబాద్, మే 27, (

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి (హెచ్‌కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010లో పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్‌పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్‌పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్‌పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి కలుపుతారు. గ్రీన్‌ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు.మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్‌హెచ్-365బీ వరకు ఆప్షన్-2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్‌పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్‌హెచ్-63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణాను మెరుగుపరుస్తుంది..

# జై బాపూ, జై భీమ్, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.

లజయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీలోని 11, 15 వార్డులు వేశాలపల్లి, కాకతీయ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. రెండు కాలనీలల్లో నాయకులతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. అదేవిధంగా, పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు ఉన్నారు.

==========================

# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా..

హైదరాబాద్, మే 27

తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారుతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు - పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు - పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు - వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ - ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది.డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ - ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పుని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) - ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది. ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటి?వి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

# కవిత కండిషన్స్...

హైదరాబాద్, మే 27

బీఆర్ఎస్ పార్టీలో కవిత కొనసాగుతారా? లేక తన దారి తాను చూసుకుంటారా? అన్న అంశం ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాను తండ్రికి రాసిన లేఖను కొందరు కావాలనే బయట పెట్టారని కవిత బహిరంగంగానే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తన తండ్రి కేసీఆర్ దేవుడని.. కానీ కొందరు దెయ్యాలు ఆయన చుట్టూ ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తద్వారా పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కొందరితో కవితకు పడడం లేదని స్పష్టం అవుతోంది. ఇదిలా ఉంటే.. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత కొన్ని కండిషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. వాటికి ఒప్పుకోకుంటే తనదారి తాను చూసుకుంటానని స్పష్టం చేసినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ మేరకు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయా కథనాల ప్రకారం కేసీఆర్ కు కవిత పెట్టిన 6 కండిషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేసీఆర్ వద్ద కవిత డిమాండ్ పెట్టినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా అందుకు సమానమైన హోదా ఇవ్వాలని ఆమె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ కండిషన్ కు ఒప్పుకోకుంటే తాను పార్టీలో కొనసాగేదే లేదని ఆమె స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. తనను జైలుకు పంపించి.. ఇబ్బందులు పెట్టిన బీజేపీతో ఎప్పటికీ పొత్తు పెట్టుకోవద్దని కేసీఆర్ కు కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వివిధ వేదికలపై కేసీఆర్ తో పాటు ముఖ్య నేతలు స్పష్టం చేయాలని ఆమె కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ కు రాసిన లెటర్లోనూ బీజేపీతో పొత్తు ఉంటుందని బయట ప్రచారం జరుగుతున్న విషయాన్ని కవిత ప్రస్తావించిన విషయం తెలిసిందే. తాను కేసీఆర్ కు రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో చెప్పాలని పార్టీని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిన్న కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉన్న ఇద్దరు, ముగ్గురు ముఖ్య నేతలతో కవిత మాట్లాడినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. లీక్ చేసిన వారి పేర్లు బయటపెట్టాలని.. వారిపై చర్యలు తీసుకోవాలని కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అప్పటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఆమె చెబుతున్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధించారు. అనంతరం కొన్ని నెలల్లోనే జరిగిన ఎంపీ ఎన్నికల్లో మాత్రం కవిత ఓటమి పాలయ్యారు. అయితే.. కొందరు ఎమ్మెల్యేల వెన్నుపోటు కారణంగానే తాను ఓటమి పాలయ్యానన్నది కవిత వాదన. వీరిలో కొందరిపై చర్యలు తీసుకోవాలని ఆ సమయంలోనే కేసీఆర్ ను కోరినా సీరియస్ గా తీసుకోలేదని కవిత వాపోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా వారిని నియోజకవర్గ ఇన్ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించి కొత్త వారికి అప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తాను సూచించిన వారికే నియోజకవర్గ ఇన్ఛార్జి పదవులు ఇవ్వాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఉమ్మడి




కరీంనగర్ జిల్లాలోని కొన్ని సెగ్మెంట్ల బాధ్యతలను సైతం కూడా తాను సూచించిన వారికే అప్పగించాలన్నది కవిత డిమాండ్ గా తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమంలో తాను ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సంస్థ కీలక పోషించిందని కవిత చెబుతున్నారు. బతుకమ్మ, బోనాలతో తాము తాము చేపట్టిన సంస్కృతిక ఉద్యమం బీఆర్ఎస్ కు కూడా కలిసి వచ్చిందని ఆమె వాదిస్తున్నారు. కానీ, తనకు మినహా జాగృతి నుంచి ఎవరికీ టికెట్లు దక్కలేదని వాపోతున్నట్లు కవిత సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కనీసం 5-10 మంది జాగృతి నేతలకు నియోజకవర్గ ఇన్ఛార్జులుగా బాధ్యతలు ఇప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు మీడియాలో చర్చ సాగుతోంది.

# తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, నాయకుడు నందమూరి తారక రామరావు.

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రాముడు, కృష్ణుడు, రావణుడు, దుర్యోధనుడు లాంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన యుగపురుషుడు ఎన్టీఆర్. జానపదం, సాంఘికం, పౌరాణికం అనే తేడా లేకుండా అన్ని పాత్రల్లో జీవించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ.ఎన్టీఆర్ పాఠశాల విద్య విజయవాడ మున్సిపల్ హై స్కూల్‌లో పూర్తి చేసి ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చేరాడు. కళాశాల విద్య కొనసాగుతుండగానే మేనమామ కూతురు బసవ తారకంను వివాహమాడి గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీలో బిఏ చేశారు. ఎన్టీఆర్‌కు మొదటి నుంచి నాటక రంగంపై మక్కువ ఎక్కువ. విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చదువుతున్నప్పుడు నాగమ్మ పాత్ర వేశారు. నూనూగు మీసాలు తీసేందుకు ససేమిరా అనడంతో ఆ పాత్రకు మీసాల నాగమ్మ అని పేరు తగిలించారు. గుంటూరు క్రిస్టియన్ కళాశాలలో చదువుతున్నప్పుడు నేషనల్ ఆర్ట్ థియేటర్‌ను ఏర్పాటు చేసి జగ్గయ్య, ముక్కామల, నాగభూషణం తదితరులతో "చేసిన పాపం" వంటి నాటకాలు ఆడారు.

సినిమా రంగంపై మక్కువతో మంగళగిరిలో సబ్ రిజిస్ట్రార్‌గా చేస్తోన్న ఎన్టీఆర్ చెన్నై ట్రేన్ ఎక్కేశారు. తొలి అవకాశం 'పల్లెటూరి పిల్ల' సినిమాకు వచ్చినా విడుదలైంది మాత్రం 'మనదేశం' చిత్రం. షావుకారు చిత్రం తరువాత నివాసాన్ని చెన్నై థౌజండ్ లైట్స్ ప్రాంతానికి మార్చుకున్నారు. విజయావారి బ్యానర్‌పై వచ్చిన పాతళభైరవి, మల్లీశ్వరి, పెళ్లిచేసి చూడు, చంద్రహారం చిత్రాలు ఎన్టీఆర్‌ను తిరుగులేని నటుడిగా నిరూపించాయి. మాయాబజార్, లవకుశ, శ్రీకృష్ణార్జున యుద్ధం, భీష్మ, భూకైలాష్, నర్తనశాల, పాండవ వనవాసం, శ్రీ వెంకటేశ్వరస్వామి మహత్యం, మహామంత్రి తిమ్మరుసు, దానవీరశూరకర్ణ చిత్రాలు విశ్వ విఖ్యాత ఎన్టిరామారావును మకుటం లేని మహారాజుగా నిలబెట్టాయి. కన్యాశుల్కం, గుండమ్మకథ, అడవిరాముడు, వేటగాడు, గజదొంగ, డ్రైవర్ రాముడు, సర్దార్ పాపారాయుడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి, బొబ్బిలిపులి చిత్రాల్లో ఆయన విలక్షణ నటనను ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోరు. ఎన్టీఆర్ నటించిన చివరి చిత్రం మేజర్ చంద్రకాంత్. తన కెరీర్లో ఆయన దాదాపు 320కి పైగా చిత్రాల్లో నటించారు.చిత్ర సీమలో నెంబర్ వన్‌గా నిలిపిన అభిమానులకు, ప్రజలకు సేవ చేయాలని తలిచిన ఎన్టీఆర్ తెలుగుదేశం అనే రాజకీయపార్టీ స్థాపించారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే వటవృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తెలుగువాడి ఆత్మగౌరవం పేరుతో ప్రచార రథంపై సుడిగాలి పర్యటన చేశారు. అంతర్గత కుమ్ములాటలో కొట్టుమిట్టాడే కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా మారడాన్ని ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఆయన చేసిన ప్రసంగాలు తెలుగువారి గుండెల్లో పౌరుషాగ్నిని నిలిపాయి.పేదవాడి కడుపు నింపే రెండు రూపాయలకు కిలోబియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతన్నకు సబ్సిడీపై విద్యుత్ తదితర ప్రజాకర్షక, ప్రజాసంక్షేమ పథకాలు తిరుగులేని విజయాన్ని అందించాయి. ఆడిన మాట తప్పని "అన్న"ఎన్టీఆర్ అధికారంలో కొనసాగినంత కాలం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. నాదేండ్ల బాస్కర రావు నుంచి వెన్నుపోటు ఎదుర్కొన్న ఎన్టీఆర్ మరోసారి ప్రజా తీర్పు కోరి తిరుగులేని మెజార్టీ సాధించి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 1985 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన 1989 ఎన్నికల్లో ఓటమి చెందారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన ఎన్టీఆర్ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను ఐక్యపథంలో నడిపించి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. కేంద్రంలో తొలి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేయించారు.తిరిగి 1994లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాల్లో విజయ దుందుభి మోగించి అఖండ మెజార్టీతో అధికారం చేపట్టారు. తెలుగు దేశం పార్టీలో అంతర్గత పరిస్థితుల కారణంగా ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని హస్తగతం చేసుకున్నారు. 1996 జనవరి 18న ఎన్టీఆర్ గుండెపోటుతో మరణించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజలు, అభిమానుల గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

# ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్

నల్గొండ, మే 27,

తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్‌ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

# పాఠశాలలో ప్రారంభానికి ముందే యూనిఫాంలు సిద్ధంగా ఉంచాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే27: పాఠశాలలో ప్రారంభానికి ముందే యూనిఫాంలు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూనిఫాం కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫాంలను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో 72,081 యూనిఫాంలకు గాను, 34428 మంది మగపిల్లలు, 37653 మంది ఆడపిల్లలకు యూనిఫాం పంపిణీ చేయవలసి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సిద్ధం చేసిన వివరాలు, విద్యార్థుల కొలతలు, కుట్టు విధానం, కటింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 3.20 కోట్ల రూపాయలు బెనిఫిట్ పొందడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని బోర్వెల్ రేచర్జీ స్ట్రక్చర్స్ ను కలెక్టర్ పరిశీలించారు.మండలంలో కేటాయించిన రేచర్జి స్ట్రక్చర్స్ లను త్వరగా నిర్మించాలని, రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్



పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, డిపిఎం రమేష్,తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేట్ మండలంలో పలు గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను, ఫెర్టిలిసర్స్, పెస్టిసైడ్ విత్తనాల దుకాణాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే27: చివరి గింజ వరకు వరి పంటను కొనుగోళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం బీబీపేట్ మండలంలోని తుల్జాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కోతలు పూర్తవడంతో కొనుగోళ్లు ఈ సారి 15 రోజులకు ముందుగానే పూర్తి అయ్యాయని కేంద్రం ఇంచార్జీ తెలిపారు. బీబీపేట్ మండలంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో యాడారం కొనుగోలు మరో వారం రోజులు తెరిచి ఉంటుందని, మిగతా కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. రైతుల పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యత గల విత్తనాలు, ఎరువులు అమ్మాలని కలెక్టర్ తెలిపారు. బీబీ పేట్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ ట్రేడ్స్ ఫెర్టిలిసర్స్, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. దుకాణంలో రికార్డులు, ఈ పాస్ మిషన్ లను కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీబీపేట్ గ్రామంలోని దుబ్బల స్వరూప ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి, మంజూరు పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తిగా త్వరగా చేయాలని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. పలువురు సిబ్బంది హాజరు రిజిస్టర్లో సంతకాలు చేయలేదని, విధుల్లో లేని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సూపర్ వైజర్ అనధికార సెలవులో ఉండడం వలన అతనిని సస్పెండ్ చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విధుల్లో లేరని వారికి నోటీస్ లు జారీచేయాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వాక్సిన్ రూమ్, ఐపి రూమ్, ఐపి వార్డ్ లను, ఆసుపత్రి వెనుక గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలంలోని చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్ర శేఖర్, మెడికల్ ఆఫీసర్ భాను ప్రియ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ పూర్ణ చందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం పై మేధావులతో సమావేశం







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 27: ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన మేధావులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్న ఒకే దేశం ఒకే ఎన్నిక పై మేధావుల అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విధంగా ఎన్నికలు జరిగితే ఆర్థికంగా, సామాజికంగా అన్ని రకాలుగా దేశానికి ఉపయోగపడుతుందని సభికులు తమ అభిప్రాయాలు చేప్పడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు, లాయర్లు, రిటైర్డు ఉద్యోగస్తులు, మీడియా, సోషల్ మీడియా వ్యక్తులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒకే దేశం ఒకే ఎన్నిక తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ అవనికాంత్ పాండే మాట్లాడుతూ, ఒకే దేశం ఒకే ఎన్నిక పై కొన్ని పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయని, ఈ అంశంపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని, మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవిధ్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల మేధావులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పార్లమెంట్ లో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కోసం గ్రామ గ్రామాన చర్చ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశానికి ఉపయోగపడే ఎలాంటి మార్పులు అయినా చేయడానికి సిద్ధం అని అన్నారు. ప్రజలపై ఎన్నికల వ్యయ భారం పడకూడదు అని, ఎన్నికలు అభివృద్ధికి ఆటంకం కాకూడదు అని, ఇలాంటి చట్టాలు రూపొందిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా ఇంచార్జీ లింగారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, నాయకులు వేణు, సంతోష్, రవీందర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచే దిశగా కృషి చేయాలి:ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మే 27:సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరిశీలించారు. ఉపాధ్యాయుల శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సెలవు రోజుల్లో కూడా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ శిబిరాలకు రావడం అభినందనీయం అని అన్నారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉందని ఈ విద్యా బోధనా ఫలితాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు.

ఉపాధ్యాయుల కృషితో ఎంతో మందిని ప్రయోజకులుగా చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కృషి చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే ప్రణాళికలు తయారు చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాల ప్రచారాన్ని పెంచాలి. పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యుల పాత్ర కీలకం శిక్షణలో నేర్చుకున్న



అంశాలను పాఠశాలలో అమలు చేయాలి. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, మాజీ సి డి సి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి , ఎంఈఓ విద్యాసాగర్, పట్టణ కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ రామప్ప, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం ఉపాధ్యాయులు ఉన్నారు.

# స్ట్రోక్‌ను నివారించడంలో సహాయపడే ఆరోగ్యకరమైన అలవాట్లు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డా. లలితా బత్తినేని



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, మే 27: స్ట్రోక్ అవగాహన నెల సందర్భంగా డాక్టర్ లలిత బత్తినేని, ఎండి న్యూరాలజీ . లలితా బత్తినేని, ఎం.డి, న్యూరాలజీ, (ప్రిస్మా హెల్త్,నాక్స్‌విల్, టెన్నెస్సీ, అమెరికా) ప్రజలు స్ట్రోక్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తుగా స్ట్రోక్ రాకుండా తినే ఆహారంలో పాటించవలసిన నియమాలను ప్రజలకు తెలియజేశారు.

స్ట్రోక్ అన్నది కొన్నిసార్లు "మెదడు దాడి" అని కూడా పిలుస్తారు. ఇది మెదడుకు రక్తప్రవాహం ఆగిపోవడం లేదా మెదడులో రక్తనాళం చిట్లినపుడు సంభవిస్తుంది. ఈ పరిస్థితుల్లో మెదడు కణాలకు అవసరమైన ఆక్సిజన్ మరియు పోషకాలు అందకపోవడం వలన అవి మరణిస్తాయి. స్ట్రోక్, ఒక వ్యక్తి మాట్లాడే తీరు, విషయాలను ఎలా గుర్తుంచుకుంటారు, భావోద్వేగాలు, స్పర్శ, కదలికలు వంటి విషయాలపై ప్రభావం చూపుతుంది. కొంతమంది పూర్తిగా కోలుకుంటారు, కానీ మరికొందరికి దీర్ఘకాలిక సమస్యలు తలెత్తవచ్చు.

స్ట్రోక్ ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది.

ఇస్కేమిక్ స్ట్రోక్: మెదడుకు రక్తాన్ని తీసుకువెళ్లే రక్తనాళాలను ఏదైనా అడ్డుకున్నప్పుడు ఇది జరుగుతుంది.హెమరాజిక్ స్ట్రోక్: మెదడులో రక్తనాళం పగిలి లేదా లీక్ అవడం వల్ల ఈ రెండూ అత్యవసర వైద్య సహాయం అవసరమయ్యే పరిస్థితులే.

స్ట్రోక్‌ను నివారించవచ్చు!

చాలా మంది స్ట్రోక్‌ను నివారించవచ్చని తెలియకపోవచ్చు. మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం వల్లే స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. చిన్న చిన్న మార్పులు పెద్ద ఫలితాలను తీసుకురాగలవు. అంటే, మనకి ప్రమాదం కలిగించే పరిస్థితులు ఏవో తెలుసుకొని, వాటిని నియంత్రించడమే ముఖ్యం.

అధిక రక్తపోటు :

స్ట్రోక్‌కు ప్రధాన కారణం. ఇది రక్తనాళాలపై ఒత్తిడిని పెంచి, వాటిని దెబ్బతీస్తుంది. అదే విధంగా, అధిక బరువు, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్ వంటివి కూడా స్ట్రోక్ అవకాశాన్ని పెంచుతాయి.

ఇతర ఆరోగ్య సమస్యలు:

ఎట్రియల్ ఫిబ్రిలేషన్: ఇది రక్తం గడ్డకట్టడానికి దారితీసే క్రమరహిత హృదయ స్పందన.

స్లీప్ అప్నియా: నిద్రలో కొద్దిసేపు శ్వాస ఆగిపోవడం కూడా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

ఈ పరిస్థితుల గురించి డాక్టర్‌ను సంప్రదించి, మందులు, ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామం ద్వారా నియంత్రించవచ్చు. మీ ఆరోగ్య బాధ్యత మీ చేతుల్లోనే ఉంది.

దైనందిన జీవనశైలిలోనూ జాగ్రత్తలు అవసరం:

1) పొగతాగే అలవాటు రక్తనాళాలను ధ్వంసం చేస్తుంది.

2) మద్యం, మత్తు పదార్థాల వినియోగం స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

3) అధిక ఉప్పు, కొవ్వు, చక్కెరగల ఆహారం కూడా హృదయ ఆరోగ్యానికి హానికరం.

4) వయస్సు, 60 పైబడిన వారికీ ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. తగిన జాగ్రత్తలు వల్ల ముప్పును తగ్గించవచ్చు. గతంలో స్ట్రోక్ లేదా టి ఐ ఏ (ఒక తాత్కాలిక స్ట్రోక్) వచ్చినవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

మెడిటరేనియన్ డైట్ %-%

మంచి ఆహారపు అలవాటు:

1) మెడిటరేనియన్ డైట్ ఒక గొప్ప ఉదాహరణ. ఇందులో చాలా కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, చేపలు మరియు గింజలు ఉన్నాయి.

ఈ డైట్ అనుసరించేవారిలో రక్తపోటు తక్కువగా ఉండటం, గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉండటం కనిపిస్తుంది.

తగిన మార్గదర్శకత్వంతో ముందడుగు:

ఒకవేళ కొన్ని రిస్క్ ఫాక్టర్లు మార్చలేనివైనా, మీరు చేయగలిగేవి చాలా ఉంటాయి:

తరచుగా కదలికలో ఉండటం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,పొగత్రాగడం మానేయడం,

మద్యం పరిమితంగా వాడడం,డాక్టర్‌ను విశ్వసించి, క్రమం తప్పకుండా ఫాలో కావడం,మీ మెదడు ఆరోగ్యం %-% మీ హస్తాలలోనే ఉంది. నేడు తీసుకునే నిర్ణయాలే రేపటి ఆరోగ్యానికి బాటలు వేస్తాయని ఆమె తెలిపారు.

# ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, మే 27: బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫార్సు ద్వారా మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మంగళవారం పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల విలువ గల చెక్ లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఎంపీ రఘురామ్ రెడ్డి కృషితో చెక్ లు వచ్చిన సందర్భంగా వారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికం బోర్డు మెంబర్ ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్



అనుమోలు వెంకటేశ్వరరావు, కన్నేటి సురేష్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు,నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 27: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జన్మదినం సందర్భంగా నాగ్ పూర్ లోని వారి స్వగృహంలో వారిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అందజేశారు.

# తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పని విధానం అభినందనీయం:మాజీ జెడ్పిటిసి బానోతు కొండ.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 27:బోనకల్ మండలం నుండి బదిలీపై వెళ్లిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పని విధానం అభినందనీయమని బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి బానోతు కొండ అన్నారు. మంగళవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. తాసిల్దార్ కు శాలువా కప్పి ఆక్సిజన్ మొక్కని ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బోనకల్ మండలంలో గత రెండు సంవత్సరాల కాలం తాసిల్దారుగా పనిచేసిన పున్నం చందర్ సామాన్యుల తాసిల్దారిగా పనిచేశారని, ప్రతి ఒక్కరితో ఆప్యాయతగా మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కరించారని, రాజకీయ పార్టీ నాయకులతోపాటు ప్రతి సామాన్య పౌరుడుతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి పట్ల అపార్టీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. పూర్ణచంద్రా లెక్కని కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో చొరచోపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో... బిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు , మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు , వేమూరి ప్రసాద్ , పారా ప్రసాద్ , గద్దెల వెంకటేశ్వర్లు , కంచర్ల బాబు , మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, ఎనగల మురళి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 27:జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రి పెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డు,నిమ్జ్ పూర్తయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, మే 27: మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారు ల తో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు.రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య ,వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు.నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డిఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం:మంత్రి సీతక్క





భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 27:నిర్మల్ జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం ముధోల్ మండలం బ్రాహ్మణగావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్కకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అనంతరం దౌనెల్లి నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు, తానూర్ బిటి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులకుగాను శిలాఫలకాలు ఆవిష్కరించారు.అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, దాదాపు రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.1.90 కోట్లతో కుంటాల%-%దౌనెల్లి బీటీ రోడ్, రూ.5.90 కోట్లతో తానూర్%-%హుండా బీటీ రోడ్ రినివల్, రూ.10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడ్డాయని, అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ఇండ్లు అందజేస్తామన్నారు.అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 27: నిర్మల్ జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 27: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 2 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఇందిరాగాంధీ ఆడిటోరియంలో నిర్వహించాలని, జిల్లాలో ప్రభుత్వ శాఖలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశం సిద్ధం చేయాలని తెలిపారు. అమరవీరుల స్థూపం ను శుభ్రపరచి ముస్తాబు చేయాలని తెలిపారు. డయాస్, టెంట్లు, విద్యుత్, కుర్చీలు, మైక్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ శాఖల అబివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్య అతిథి సందేశం తయారు చేయడానికి శాఖల నుండి నోట్స్ సి.పి.ఒ. కు పంపించాలని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యులు, ప్రముఖులు, ఆడియన్స్, మీడియా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, ఆర్డీఓ వీణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికకు ఆహ్వానం



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే27:గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పైడిపల్లి లోని జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు కోసం స్థానిక కార్పొరేటర్ జన్ను శీభారాణి అనిల్ కుమార్ లకు ఆహ్వానం పలికిన జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.

జూన్ ఒకటో తేదీన ఆదివారం రోజున పైడిపల్లి లోని జెడ్పిఎస్సెస్ హైస్కూల్లో జరిగే సమావేశమునకు ముఖ్య అతిథులుగా మూడో డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి అనిల్ కుమార్ లను ఆహ్వానిస్తూ ఇన్విటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా,జనరల్ సెక్రెటరీ. రెవ.డాక్టర్ జన్ను ప్రభాకర్, కన్వీనర్ జన్ను సాలోమోన్ ఫండ్ రైసింగ్ కమిటీ చైర్మన్ రెవ.జన్ను ఏసు పాదం ఉపాధ్యక్షులు జన్ను సాలోమోన్,తదితరులు పాల్గొన్నారు.

# 2025 డిసెంబర్ లోగా టీబీ నిర్మూలన చేయాలి:జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మే 27:టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఈరోజు అన్ని డిపార్ట్మెంట్స్ వారితో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 2025 లోగా టీబీ నిర్మూలన చేయాలి అన్న వుద్దేశ్యంతో , ప్రమాదానికి దగ్గరగావున్నా ,అనగా చక్కెర వ్యాధి గ్రస్తులు ,హెచ్ఐవి ,5 సంవసరాల క్రీతం టీబి వ్యాధిగ్రస్తులు ,వారి కుటుంబ సభ్యులు, ధూమపానం చేసేవారు,మందు తాగేవారు, 60 సంవత్సారాల పైపడిన వారు, మాల్ న్యూట్రిషనల్, ఇటుక బట్టి, లారీ డ్రైవర్లు, పారిశ్రామిక శాఖ వాళ్లు, రైస్ మిల్లర్, సిమెంట్ కార్మికుల బీడీ కార్మికులు, స్వయం సహాయక సంఘాల వారందరి కి వర్తిస్తుంది అని అన్నారు. కావున ఆయా లైన్ డిపార్ట్మెంట్స్ వారితో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి అందులో పాజిటివ్ వచ్చినవాళ్లకి ఉచిత చికిత్స, ఉచిత మందులు అలాగే పోషకాహార సపోర్ట్ గా నెలకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా డిపార్ట్మెంట్స్ వారిని కోరారు. ఈ టిబి ఎవరికైనా రావచ్చు, కావున అందరు తేమడ పరీక్ష నిర్వహించుకోవాలి,మనకి కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బిచ్కుంద ఆసుపత్రుల్లో పరీక్ష కేంద్రం అందుబాటులో ఉందని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా.చంద్రశేఖర్, టీబీ ప్రోగ్రాం అధికారి డా.రాధికరాణి పీఓ ఎన్సీడీ డా.శిరీష, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ విద్యా, పంచాయతీ రాజ్ శాఖ,విద్యా అభివృద్ధి, మునిసిపాలిటీ విభాగం, ఐఎంఏ విభాగం, కార్మిక అధికారి విభాగం, పారిశ్రామిక విభాగం,డిడబ్ల్యుడి డిపార్ట్మెంట్, ఇందిరాక్రాంతి పథం డిపార్ట్మెంట్,ఎన్జిఓలు తదితరులు పాల్గోన్నారు.

# భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి భవనంలో సర్వే, ల్యాండ్ రికార్డు శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. భూ భారతి చట్టం, భూ సమస్యలపై సమగ్ర అవగాహన, భూ మ్యాప్, నక్షా, భూ హద్దులు తదితర విషయాలపై స్పష్టంగా సర్వేయర్ల అవసరమని వారి విధుల పై అవగాహన కల్పిస్తు కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో లైసెన్ష్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్ లు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు.సర్వేయర్ల శిక్షణలో ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# భారీ నష్టాల్లో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు.. బొరానా వేవ్స్ ఎంట్రీ

విద్యుత్తు బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు నేడు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో వీటి విలువ ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కంపెనీకి వచ్చిన ఆర్డరు రద్దైన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. మార్కెట్ ప్రారంభంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ఈ షేర్లు ప్రస్తుతం కాస్త కోలుకున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు 6.42 శాతం నష్టంతో రూ.1,259 వద్ద ట్రేడవుతున్నాయి.

కంపెనీకి ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేసుకుంటున్నట్లు మహారాష్ట్ర రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. మే 22 నాటికి కంపెనీ 1000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉండగా.. ఒక్కటి కూడా అందించలేదన్నారు. అయితే ఆయన తన పోస్ట్‌లో కంపెనీ పేరు ప్రస్తావించలేదు. అధికారుల సూచన మేరకు 5,150 ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతంలో ఇచ్చిన టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.




నష్టాల్లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లు

ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో 3.4 శాతం వాటాను ప్రమోటర్ రాకేశ్ గంగ్వాల్, అతని కుటుంబ ట్రస్ట్ రూ.6,831 కోట్లకు విక్రయించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాని షేర్లు క్షీణిస్తున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో 2 శాతం నష్టంతో రూ.5,310 వద్ద ట్రేడవుతున్నాయి. అయితే, వాటా విక్రయాలకు సంబంధించి సంస్థ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.

బొరానా వేవ్స్ ఎంట్రీ

గుజరాత్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ తయారీ సంస్థ బొరానా వీవ్స్ షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. 12.5 శాతం ప్రీమియంతో మార్కెట్లోకి అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.216తో పోలిస్తే ఎన్‌ఎస్‌ఈలో రూ.243 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత షేర్లు రాణిస్తున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఎన్‌ఎస్‌ఈలో 18.13 శాతం లాభంతో రూ.255 వద్ద ట్రేడవుతున్నాయి.

# క్విక్ కామర్స్, ఫిన్‌టెక్‌పై ఫోకస్.. ఈ ఏడాదిలో 5 వేల నియామకాలకు సిద్ధమైన ఫ్లిప్‌కార్ట్

వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ) పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది 5,000 మందిని నియమించుకొనేందుకు సిద్ధమవుతోంది. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు.

'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఎమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ ఎరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఈ చర్య కంపెనీ అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తోంది.




ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారత మార్కెట్లో తన స్థానాన్ని బలోపేతం చేసుకొనేందుకు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఫ్యాషన్ రంగంలోనూ తన సత్తా చాటుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూకుడుగా పెట్టుబడుల్ని పెడుతోంది. ఈ ఏడాదిలో ఏఐపై పెట్టుబడులు ఆరు రెట్లు పెరిగాయి. మరోవైపు పబ్లిక్ ఇష్యూ కోసం సిద్ధమవుతున్న ఫ్లిప్‌కార్ట్ తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది.

# మధ్య స్థాయి కంపెనీలకు డిజిటల్ పోర్టల్

దిల్లీ: మధ్య స్థాయి కంపెనీలు మన ఆర్థిక వ్యవస్థకు వృద్ధి చోదకాలుగా మారాలంటే.. వాటికోసమే ప్రత్యేకించి ఆర్థిక టూల్స్, సాంకేతిక ఏకీకరణ, కేంద్రీకృత



డిజిటల్ పోర్టల్ అవసరమని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది. సోమవారమిక్కడ విడుదల చేసిన నివేదిక ప్రకారం.

మధ్య స్థాయి సంస్థలు కీలకంగా ఉన్నా, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే, ఆయా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించాలి.

టర్నోవరు అనుసంధానిత వర్కింగ్ క్యాపిటల్ పథకాన్ని ఆవిష్కరించాలి.

రూ.5 కోట్ల క్రెడిట్ కార్డు సదుపాయాన్ని మార్కెట్ రేటుకు అందించాలి. రిటెయిల్ బ్యాంకుల ద్వారా నిధుల పంపిణీ జరగాలి.

ప్రస్తుత టెక్నాలజీ సెంటర్లను రంగాలవారీ, ప్రాంతాల వారీగా ఇండియా ఎస్‌ఎమ్‌ఈ 4.0 కాంపిటెన్స్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలి. తద్వారా ఇండస్ట్రీ 4.0 పథకాన్ని అందిపుచ్చుకునేందుకు వీలవుతుంది. ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ మంత్రిత్వ శాఖలో ప్రత్యేక ఆర్ అండ్ డీ సెల్ ఏర్పాటు చేయాలి. జాతీయ ప్రాధాన్యం ఉన్న క్లస్టర్ ఆధారిత ప్రాజెక్టుల కోసం సెల్ఫ్ రిలయంట్ ఇండియా ఫండ్ తీసుకురావాలి. రంగాల వారీ టెస్టింగ్-సర్టిఫికేషన్ సుదపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా నిబంధనల భారాన్ని తగ్గించడంతో పాటు, ఉత్పత్తుల నాణ్యత పెంచొచ్చు. ఉదయమ్ ప్లాట్‌ఫాంలో ఒక సబ్‌పోర్టల్‌ను ప్రారంభించాలి. ఇది కంపెనీలకు వనరులను వెతికేందుకు ఏఐ (కృత్రిమమేధ) సహాయాన్ని, టూల్స్‌ను, నిబంధనలను పాటించేందుకు సహకారాన్ని అందించాలి.

ఎంత కీలకం అంటే..: దేశ జీడీపీకి సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి కంపెనీ (ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ)లే 29% వాటా అందిస్తున్నాయి. ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈల్లో 97% సూక్ష్మ కంపెనీలే. 2.7% చిన్నవి ఉండగా.. కేవలం 0.3 శాతమే మధ్య స్థాయి సంస్థలు. అయితే 0.3 శాతం కంపెనీలే మొత్తం ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ ఎగుమతుల్లో 40% వాటా కలిగి ఉన్నాయి. అందుకే ఎంఎస్‌ఎంఈల సత్తాను పూర్తిగా వినియోగించుకునేందుకు నీతి ఆయోగ్ పై సూచనలు/సిఫారసులు చేసింది.

# ఎస్‌బీఐ లాభదాయకత పెంచుతాం

దిల్లీ

తక్కువ వ్యయంతో డిపాజిట్ల సేకరణతో పాటు ఫీజుల ఆదాయం పెంపు, వ్యయ నిర్వహణలో క్రమశిక్షణ పాటించడం ద్వారా స్థిరమైన రాబడి ఆర్జించేందుకు ప్రయత్నిస్తున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి తెలిపారు. 'బలమైన కాసా (కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్) వృద్ధి, డిజిటల్‌లో ఇతర పథకాల పంపిణీ, మార్జిన్లు అధికంగా ఉండే ఆస్తులకు కేటాయింపుల పెంపు ద్వారా ఆదాయ మార్గాలను నిర్మిస్తున్నాం' అని ఆయన బ్యాంకు వాటావాదార్లకు ఇచ్చిన సందేశంలో శెట్టి పేర్కొన్నారు.

కార్యకలాపాల వేగవంతం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ రూ.70,901 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 లాభం రూ.61,077 కోట్లతో పోలిస్తే ఇది 16% అధికం. స్థిరమైన, రిస్క్-అడ్జస్టెడ్ వృద్ధి సాధించేందుకు, ఎస్‌బీఐ రుణాల అండర్ రైటింగ్, రుణ ఖాతాల పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరికల గుర్తింపు కోసం అధునాతన సాంకేతికత ఉపయోగిస్తున్నామని ఎస్‌బీఐ ఛైర్మన్ తెలిపారు. ఎంఎస్‌ఎంఈ, మౌలిక వసతుల వంటి



ప్రాధాన్య రంగాల సంస్థలకు రుణాలను పెంచేందుకు, ఆస్తుల నాణ్యతను బలోపేతం చేసేందుకు విధివిధానాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. సాధారణ పనులను డిజిటలీకరణ చేయడం ద్వారా మానవ శ్రమను తగ్గిస్తున్నామని తెలిపారు. కేంద్రీకృత వ్యవస్థ ద్వారా శాఖల్లో వేగవంతమైన, స్థిరమైన కార్యకలాపాలు సాధ్యమవుతున్నట్లు పేర్కొన్నారు.

వినియోగదారులకు మంచి బ్యాంకింగ్ అనుభవం అందించడం, బ్యాంక్ వృద్ధి వ్యూహంలో కీలకంగా ఉందన్నారు. స్థానిక భాషలో వాయిస్ బ్యాంకింగ్, 24/7 డిజిటల్ సేవల మద్దతు వంటి చర్యలను చేపట్టినట్లు శెట్టి వివరించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యక్తిగత సేవలను అందిస్తున్నామన్నారు. ఫిన్‌టెక్‌లు, అగ్రిటెక్‌లు, డిజిటల్ వేదికలతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు వివరించారు.

# జియో ఫైనాన్షియల్ మ్యూచువల్ ఫండ్‌కు సెబీ ఆమోదం

దిల్లీ: దేశంలో మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు తమ అనుబంధ సంస్థకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి అనుమతి లభించిందని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ పేరిట సేవలందించేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్‌ను జారీ చేస్తున్నట్లు జియో బ్లాక్ రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ కంపెనీకి మే 26 సెబీ లేఖ రాసినట్లు జేఎస్‌ఎఫ్‌ఎల్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.

జియో ఫైనాన్షియల్, అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్ కలిసి జియో బ్లాక్‌రాక్ అసెట్




మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. తలో 50 శాతం వాటాతో ఈ జేవీని ఏర్పాటు చేశాయి. ఇరు సంస్థలు కలిసి మ్యూచువల్ ఫండ్ కంపెనీలో రూ.117 కోట్లు పెట్టుబడిగా పెడుతున్నట్లు జియో ఫైనాన్స్ ఈ ఏడాది జనవరిలో వెల్లడించింది. 2023 అక్టోబర్‌లోనే మ్యూచువల్ ఫండ్స్ బిజినెస్ నిర్వహణకు అనుమతి కోరుతూ జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కంపెనీ దరఖాస్తు చేశాయి. తాజాగా అనుమతులు లభించడంతో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమం అయ్యింది.

# బాహుబలి రైలింజన్

దేశీయంగా అధిక సామర్థ్యం గల విద్యుత్తు రైలింజన్ (లోకోమోటివ్) తయారైంది. 9,000 హార్స్‌పవర్ కలిగిన విద్యుత్తు రైలింజన్‌ను సీమెన్స్ తయారు చేయగా, ప్రధాని నరేంద్రమోదీ సోమవారం ఆవిష్కరించారు. 4,500 టన్నుల సరకును రవాణా చేసేందుకు ఇది ఉపయోగ పడుతుందని కంపెనీ వెబ్‌సైట్ వెల్లడిస్తోంది. అంటే రోడ్లపై 100 కన్నా ఎక్కువ భారీ ట్రక్కుల్లో సరఫరా చేసే సరకును, ఈ ఒక్క ఇంజిన్ సాయంతో గూడ్స్‌లో తరలించొచ్చు. ఈ ఇంజిన్ గరిష్ఠవేగం 120 కిలోమీటర్లు. భారతీయ రైల్వేల నుంచి



ఇలాంటి 1,200 లోకోల సరఫరా ఆర్డర్‌ను సీమెన్స్ దక్కించుకుంది. వీటిని 11 ఏళ్లలో సరఫరా చేయాల్సి ఉంది. ఈ ఇంజిన్ల తయారీతో పాటు 35 ఏళ్ల పాటు నిర్వహణ సేవలు అందించేందుకు గుజరాత్‌లోని దహోద్‌లో రూ.21,405 కోట్ల మూలధనంతో లోకోమోటివ్ తయారీ షాప్, రోలింగ్‌స్టాక్ వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేశారు. నాసిక్, ఔరంగాబాద్, ముంబయిల్లో సీమెన్స్‌కు ఉన్న ప్లాంట్లలో కీలక విడిభాగాలను తయారు చేస్తున్నారు.

# సుజుకీ ఇ-యాక్సెస్ తయారీ ప్రారంభం

: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా తన పాపులర్ స్కూటర్ యాక్సెస్‌లో ఈవీ వేరియంట్‌ను తీసుకొస్తోంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తొలిసారిగా ప్రదర్శించిన ఇ-యాక్సెస్ తయారీని గురుగ్రామ్ ప్లాంట్‌లో ప్రారంభించినట్లు తెలిపింది. త్వరలోనే ఈవీకి మార్కెట్లోకి విడుదల చేయనుంది.




విద్యుత్ స్కూటర్ విభాగంలోకి సుజుకీ అడుగుపెట్టాలని చాలాకాలంగా చూస్తోంది. ఇ-యాక్సెస్‌తో ఎంట్రీ ఇవ్వాలని ప్రణాళికలు రచిస్తోంది. దీర్ఘకాల మన్నిక, అత్యుత్తమ థర్మల్ స్టెబిలిటీతో కూడిన ఇ-టెక్నాలజీతో ఈ విద్యుత్తు స్కూటర్‌ను రూపొందిస్తున్నట్లు పేర్కొంది. లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీ ఈ స్కూటర్‌ను తీసుకొస్తున్నారు. రీ జెనరేటివ్ బ్రేకింగ్, ఫ్రీ బెల్ట్ డ్రైవ్ సిస్టం, రివర్స్ మోడ్‌తో పాటు (ఎకో మోడ్, రైడ్ మోడ్ ఏ, రైడ్ మోడ్ బీ) అనేక రకాల రైడింగ్ మోడ్స్‌తో రానుంది.

సుజుకీ కొత్త విద్యుత్ స్కూటర్ ఇ-యాక్సెస్ 3kWh బ్యాటరీతో తీసుకొస్తున్నారు. ఇది 95 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. పోర్టబుల్ ఛార్జర్‌తో 6 గంటలు 12 నిమిషాల్లో ఫుల్ ఛార్జ్, ఫాస్ట్ ఛార్జర్‌తో అయితే 2 గంటల 12 నిమిషాల్లో ఛార్జ్ పూర్తవుతుందని కంపెనీ వెల్లడించింది. 5.5 hp, 15 Nm పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. వచ్చే వారంలో స్కూటర్ ధరను రివీల్ చేయనుంది.

# కెప్టెన్సీ విషయంలో గిల్ కన్నా.. పంత్‌కే నా ఓటు: వీరేంద్ర సెహ్వాగ్

టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన అనంతరం ఆ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. రిషభ్ పంత్‌ను వైస్‌కెప్టెన్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. జూన్ 20 నుంచి టీమ్‌ఇండియా ( ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా ఐదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీకి ఇది పరీక్షే. నిజానికి జస్ప్రీత్ బుమ్రానే సారథి పదవి వరించేది. కానీ, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ వంటి కారణాలతో సెలక్టర్లు కేఎల్ రాహుల్ ( రిషభ్ పంత్‌ను కాదని శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గుచూపారని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. దీనిపై భారతజట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ మాత్రం దీనిపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేశాడు.



'కెప్టెన్సీకి గిల్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. ఫిట్‌నెస్ సమస్యల వల్ల తుదిజట్టులో ఆడలేని వారికి సారథ్య బాధ్యతలు ఎలా అప్పగిస్తారు. అందుకే సెలెక్టర్లు గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు' అని మనోజ్ తివారీ విశ్లేషించాడు. ఈ వ్యాఖ్యలను వీరేంద్ర సెహ్వాగ్(సమర్థిస్తూనే... కెప్టెన్సీ విషయంలో మాత్రం తన ఓటు రిషభ్‌పంత్‌కే అన్నాడు. 'ఈ ఒక్క సిరీస్ కోసం అయితే బుమ్రాను కెప్టెన్‌గా నియమించొచ్చు. దీంతో ఏ ఇబ్బందీ లేదు. కానీ, దీర్ఘకాలానికి సంబంధించి మాత్రం ఈ నిర్ణయం సరైంది కాదు. ఎందుకంటే భారతజట్టు ఓ సంవత్సరంలో పది టెస్టు మ్యాచ్‌లు ఆడుతుందనుకుంటే.. అతడు అన్ని మ్యాచ్‌లకూ అందుబాటులో ఉండలేడు. ఈ నేపథ్యంలో బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వకపోవడం సరైనదే. గిల్‌కు కెప్టెన్సీ అప్పగించిన విషయంలో మనోజ్ తివారీ అభిప్రాయంతో నేను ఏకీభవించను. నా దృష్టిలో టీమ్‌ఇండియాకు సారథిగా రిషభ్ పంత్ ( సెకండ్ బెస్ట్ ఆప్షన్. గిల్ మూడో ఆప్షన్' అని వీరేంద్ర సెహ్వాగ్ కుండబద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాన్ని చెప్పాడు.

అలాగే.. రిషభ్ పంత్‌కు తాను ఎందుకు మద్దతు ఇస్తున్నాడో వివరించాడు. 'టెస్ట్ క్రికెట్‌కు పంత్ చేసినంతగా, ఇతర ఆటగాళ్లెవరూ చేయలేదు. క్రికెట్ అభిమానులను టెస్ట్ మ్యాచ్‌లు చూసేలా కట్టిపడేసింది విరాట్ . అతడి తర్వాత ఈ పని చేసింది కేవలం పంత్ మాత్రమే. యాక్సిడెంట్ తర్వాత అతడు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఆ ప్రమాదపు ఛాయలు తన ఆటపై పడకుండా శ్రమించాడు. ఇప్పుడేమో ఏకంగా టీమ్‌ఇండియాకు టెస్ట్ ఫార్మాట్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. అందుకే సెలెక్టర్లు భవిష్యత్తులో అయినా పంత్‌కు కెప్టెన్‌గా పగ్గాలు అప్పగించాలి. చాలా కొద్ది మంది బౌలర్లు మాత్రమే టీమ్‌ఇండియాకు సారథిగా వ్యవహరించారు. నేను క్రికెట్ ఆడిన కాలంలో కేవలం అనిల్‌కుంబ్లేనే ఆ ఘనత సాధించాడు. అలాగే అతడు ప్రతి మ్యాచ్‌కూ అందుబాటులో ఉన్నాడు' అని సెహ్వాగ్ ముగించాడు.



# మరో రెండు రికార్డులకు అడుగు దూరంలో విరాట్ కోహ్లీ

ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీని ఐపీఎల్‌లో మరో రెండు రికార్డులు ఊరిస్తున్నాయి. ప్రస్తుతం వాటికి కోహ్లీ కేవలం అడుగు దూరంలోనే ఉన్నాడు. ఈ సీజన్‌లోనే వాటిని సాధించే అద్భుత అవకాశం అతడి ముందు ఉంది. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ తరఫున 12 ఇన్నింగ్స్‌ల్లో 548 రన్స్‌తో విరాట్ కోహ్లీ అత్యధిక పరుగుల వీరుడిగా కొనసాగుతున్నాడు. మరో 24 పరుగులు చేస్తే టీ20ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున 9,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. ఐపీఎల్‌లో 256 ఇన్నింగ్స్‌లో 8,552 పరుగులు చేసిన కోహ్లీ, సీఎల్‌టీ20 (ఛాంపియన్ లీగ్ టీ20)లో 14 ఇన్నింగ్స్‌లో 424 రన్స్ సాధించాడు. మొత్తంగా ఆర్సీబీ తరఫున 270 ఇన్నింగ్స్‌ల్లో 8,976 పరుగులు చేశాడు. ఈ మైలురాయిని బుధవారం లఖ్‌నవూ సూపర్ కింగ్స్‌తో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు జరిగే మ్యాచ్‌లోనే సాధించే అవకాశం ఉంది.

అలాగే విరాట్ కోహ్లీ మరో అర్ధశతకం బాదితే, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు బాదిన బ్యాటర్‌గా నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు 62 అర్ధశతకాలతో డేవిడ్ వార్నర్‌తో (సమానంగా ఉన్నాడు. విరాట్ ఈ సీజన్‌లో ఇప్పటికే ఏడు హాఫ్‌సెంచరీలు సాధించాడు. ఇంతకు ముందు 2016 సీజన్‌లో 11, 2023 సీజన్‌లో 8 అర్ధశతకాలు బాదాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్రస్తుతం ఆర్సీబీ 17 పాయింట్లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియన్ పేసరైన జోష్ హేజిల్‌వుడ్ తిరిగి జట్టులో చేరనున్నాడు. ప్లేఆఫ్స్ నేపథ్యంలో బెంగళూరుకు ఇది నిజంగా శుభవార్తే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో మంచి నెట్‌రన్ రేట్‌తో విజయం సాధిస్తే ఆర్సీబీ పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్‌ను (%ాబఅయిఎ ఖఱఅస్ర్రం%) వెనక్కి నెట్టి మొదటిస్థానంలోకి దూసుకువెళ్లే అవకాశం ఉంది.

# ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపు: హార్దిక్ పాండ్య

ఐపీఎల్ ( 2025 సీజన్‌లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ ( పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. దీనికి బదులుగా పంజాబ్ 18.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ పోరులో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ( స్పందించాడు.



'ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపులాంటిది. జట్టు 20 పరుగులు తక్కువ చేసింది. టోర్నీలో ఇంతవరకు చాలా చక్కగా ఆడాం. కానీ, ఈ మ్యాచ్‌లో మాత్రం మా ఉత్తమ ఆటతీరును ప్రదర్శించలేదు. ఐపీఎల్ అంటేనే ఇలా ఉంటుంది. ముంబయి ఇండియన్స్ అయిదు టైటిల్స్‌ను గెలిచింది. ఇది అంత తేలికైన విషయం కాదు. యాక్సిలరేటర్ మీద నుంచి మనం కాలు తీస్తే.. ప్రత్యర్థులు గెలవడానికి ప్రయత్నిస్తారు. ఇదో చిన్న తప్పిదం. ఈ ఓటమి నుంచి మేము చాలా నేర్చుకుంటాం' అని హార్దిక్ పాండ్య అన్నాడు.

అలాగే తమ బౌలింగ్ దళం ప్రదర్శన గురించి కూడా హార్దిక్ మాట్లాడాడు. 'మా బౌలర్లు పూర్తి శక్తిసామర్థ్యాల మేరకు ప్రదర్శన చేయలేదు. కొన్ని పేలవమైన బంతులను సంధించారు. మరికొన్ని చక్కటి బంతులకు కూడా పంజాబ్ కింగ్స్ ఆటగాళు పరుగులు రాబట్టారు. మొత్తానికి మా బౌలింగ్‌లో వైఫల్యాలను వారు చక్కగా ఉపయోగించుకున్నారు' అని విశ్లేషించాడు.

# నాలుగో ప్లేస్‌లో ముంబయి ఇండియన్స్.. మరి 'ఆ గండం' గట్టెక్కేనా?

ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు రావడం ఇది పదకొండోసారి. 'ఆరోసారి' కప్పు గెలవడం ఖాయమని ఆ జట్టు అంచనాలు వేసుకుంటున్నప్పటికీ.. ఇక్కడ ఎలిమినేటర్ గండం దాటాలి.. రెండో క్వాలిఫయర్‌లో గెలవాలి.. అప్పుడు ఫైనల్‌కు చేరి ఆరోసారి ఛాంపియన్‌గా మారాలి. ఎందుకంటే ఐపీఎల్ 2025 సీజన్‌లో లీగ్ స్టేజ్‌ను ముంబయి నాలుగో స్థానంతో ముగించింది. కానీ, గత చరిత్రను చూస్తే మాత్రం నాలుగో స్థానం ఈ జట్టుకు పెద్దగా కలిసి రాలేదు. మరి హార్దిక్ సేన ముందున్న ఆ గండం ఏంటంటే?

ఐపీఎల్ 18వ() సీజన్ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ముగిసిన 17 ఎడిషన్లలో ముంబయి ఇండియన్స్ పది సార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఇప్పుడిది 11వ సారి కావడం విశేషం. ఐదుసార్లు ఛాంపియన్ అయింది. ఒకసారి రన్నరప్‌గా నిలిచింది. మరో నాలుగుసార్లు ప్లేఆఫ్స్‌కే పరిమితమైంది. ఇక్కడే ఓ ఆసక్తికర విషయం ఉంది. టాప్-2లో నిలిచిన ఆరు సందర్భాల్లో ఐదుసార్లు విజేతగా నిలిచిన చరిత్ర ముంబయి ( సొంతం. ఒకే ఒక్కసారి మాత్రమే రన్నరప్‌గా నిలిచింది. 2010 సీజన్ ఫైనల్ పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌పై నెగ్గలేకపోయింది.

'రెండో ఛాన్స్'ను వదలదు..

లీగ్ స్టేజ్‌లో అత్యధిక పాయింట్లు సాధించి టాప్-2 స్థానాల్లో ఉంటే మంచి ఛాన్స్ వచ్చినట్లే. తొలి క్వాలిఫయర్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. అదే ఓడిన టీమ్‌కు మరో ఛాన్స్ ఉంటుంది. క్వాలిఫయర్ -2లో గెలిస్తే టైటిల్ పోరుకు చేరుకుంటుంది. అందుకే అన్ని జట్లూ తొలి రెండు స్థానాల్లో ఉండాలని బలంగా భావిస్తాయి. ముంబయి కూడా టాప్-2లో ఉన్నప్పుడే వచ్చిన ఛాన్స్‌ను వినియోగించుకుని విజేతగా నిలిచింది. 2013, 2017 సీజన్లలో మొదటి క్వాలిఫయర్‌లో ఓడినా.. రెండో క్వాలిఫయర్‌లో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ ఛాంపియన్‌గా అవతరించింది. మిగతా మూడు టైటిళ్లను (2015, 2019, 2020) టాప్-2లో ఉండే గెలుచుకుంది.

ఇక్కడ ఒక్కసారి కూడా..

కానీ మూడు, నాలుగు స్థానాలు మాత్రం ముంబయికి అస్సలు అచ్చిరాలేదు. రెండు సార్లు ఇలా క్వాలిఫయర్-2లోకి అడుగు పెట్టినా.. ఫైనల్‌కు వెళ్లలేకపోయింది. ఇక మరో రెండుసార్లు ఎలిమినేటర్‌లోనే ఇంటిముఖం పట్టింది. ముంబయి ఇండియన్స్ 2011, 2012 సీజన్లలో 3వ స్థానం.. 2014, 2023 ఎడిషన్లలో నాలుగో స్థానంతో ప్లేఆఫ్స్‌లో తలపడింది. ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు కూడా ముంబయి ఫ్యాన్స్‌ను కలవరపెట్టే అంశమిదే. ఈసారి కూడా నాలుగో స్థానంలోనే ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. కానీ, అసలు ప్లేఆఫ్స్‌కు రావడమే కష్టమనుకున్న జట్టు టైటిల్ రేసులో నిలవడమే సెన్సేషన్.

ఇక్కడ ఓ విషయం గుర్తు తెచ్చుకోవాలి. ముంబయి వరుసగా ఐదు అంతకంటే ఎక్కువ విజయాలు నమోదు చేసి ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాక.. టైటిల్‌ను వదిలిపెట్టిన దాఖలాలు లేవని చరిత్ర చెబుతోంది. అందుకు ఉదాహరణ 2020 సీజన్. చివరిసారిగా ముంబయి ఛాంపియన్ అయిన సీజన్ అదే. తొలి మూడు మ్యాచుల్లో ఒక్కటే విజయం. కానీ, ఆ తర్వాత చెలరేగి ఛాంపియన్‌గా నిలిచింది.

# పంజాబ్ కింగ్స్ దూకుడు.. వారిద్దరే మాస్టర్ మైండ్స్

తొలి సీజన్‌లో సెమీస్‌కు చేరిందా జట్టు. ఆ తర్వాత ప్రతి రెండు లేదా మూడు సీజన్లకు కొత్త కెప్టెన్. జట్టులోని ప్లేయర్లందరూ మారిపోతుంటారనే కామెంట్లు. వీటి నడుమే మళ్లీ 2014లో అగ్రస్థానంతో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. కానీ, ఫైనల్‌లో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు 11 ఏళ్ల తర్వాత మళ్లీ టాప్ -2లో స్థానం సంపాదించింది. మరి ఈసారి పంజాబ్ కింగ్స్ ప్రదర్శన వెనుక మాస్టర్ మైండ్స్ ఎవరో తెలుసా?



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ 14 మ్యాచుల్లో 9 విజయాలు నమోదు చేసింది. ఒక్క మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. అందులోనూ గెలిచే అవకాశాలు మెండుగానే ఉన్నా.. వరుణుడు సహకరించలేదు. అయినా సరే టాప్ -2లో స్థానం సాధించి తొలి క్వాలిఫయర్‌లో ఆడనుంది. గత పది సీజన్లలో ఒక్కసారి మాత్రమే ఐదో స్థానం వరకు రాగలిగిన పంజాబ్ ఈసారి అద్భుతంగా రాణిస్తోంది. ఈ విజయ రహస్యం వెనుక ఇద్దరు 'కింగ్స్' ఉన్నారు. వారే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రధాన కోచ్ రికీ పాంటింగ్. ఈసారి పంజాబ్ జైత్రయాత్ర 18వ ఎడిషన్ ప్రారంభం కాకముందే మొదలైంది. మెగా వేలంలో శ్రేయస్‌ను రూ.26.75 కోట్లకు తీసుకున్న ఆ జట్టు.. మిగతా ప్లేయర్ల విషయంలోనూ ఏమాత్రం సంకోచించలేదు. ప్రధాన కోచ్ రికీ పాంటింగ్‌కు మేనేజ్‌మెంట్ పూర్తి స్వేచ్ఛనిచ్చింది. అందుకు ప్రతిఫలమే టాప్-2లో స్థానం దక్కడం.

సూపర్ టీమ్‌తో..

ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ తన మార్క్ ఏంటో జట్టు ఎంపిక సమయంలోనే చూపించాడు. గత సీజన్ వరకు దిల్లీకి కోచ్ బాధ్యతలు నిర్వర్తించిన అతడు ఈసారి పంజాబ్‌తో జట్టు కట్టాడు. రిటెన్షన్ ప్రక్రియ నుంచి తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకొన్నాడు. శశాంక్, అర్ష్‌దీప్‌ను ఈ జట్టు రిటైన్ చేసుకుంది. అప్పుడే ఏదో ప్లాన్‌తో సీజన్‌లోకి అడుగుపెట్టిందని అంతా భావించారు. శశాంక్ కూడా 'మేం టాప్-2'లో ఉంటామని బలంగా చెప్పాడు. వేలంలో శ్రేయస్‌ను భారీ మొత్తం వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. అతడు కోల్‌కతాను విజేతగా నిలిపిన సారథి. అప్పుడంతా క్రెడిట్ గౌతమ్ గంభీర్‌కు వెళ్లినా.. కీలక పాత్ర మాత్రం శ్రేయస్‌దే అనడంలో సందేహం లేదు. ఇక బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ స్టార్‌లనే కాకుండా.. యువకులకూ పెద్ద పీట వేసింది. ఆరంభంలో ప్రభ్ సిమ్రన్ దూకుడు.. నిలకడకు మారుపేరుగా నిలిచే నేహాల్ వధేరా, శశాంక్, జోష్ ఇంగ్లిస్ వంటి ప్లేయర్లను ఎంచుకుంది. టీ20ల్లోనే టాప్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌కు తోడుగా యాన్సెన్, వైశాఖ్ విజయ్ కుమార్ పేస్ భారం మోస్తుండగా.. ఐపీఎల్‌లో టాప్ వికెట్ టేకర్ యుజ్వేంద్ర చాహల్‌ను మెగా వేలంలో తీసుకుంది. హర్మన్‌ప్రీత్ బ్రార్ నమ్మదగ్గ స్పిన్నర్‌గా మారాడు.

దూకుడైన కెప్టెన్ ఆట..

కెప్టెన్ అంటే ముందుండి నడిపించాలి. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్‌కు వందకు వంద మార్కులు పడతాయని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. వ్యక్తిగత మైలురాళు కాదు.. జట్టుకు ఉపయోగపడే ఇన్నింగ్స్‌లు ముఖ్యమని ఇప్పటికే నిరూపించాడు. అదే విధంగా తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకొనేందుకూ ఏమాత్రం వెనుకాడలేదు. తాజాగా ముంబయితో తమ చివరి లీగ్ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో రాకుండా జోష్ ఇంగ్లిస్‌ను పంపించి అతడితో కీలక ఇన్నింగ్స్ ఆడించిన సంగతి తెలిసిందే. డేరింగ్ నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా.. బౌలింగ్‌లో ఏ బౌలరైనా ఇబ్బంది పడితే అతడికి మద్దతుగా నిలిచాడు. చాహల్ కొన్ని మ్యాచుల్లో వికెట్ కూడా తీయలేదు. అయినా, అతడిని కొనసాగించిన సందర్భాలూ ఉన్నాయి. ఇక హర్మన్‌ప్రీత్ బ్రార్ పరిస్థితి కూడా అంతే. చాహల్ ఉండటంతో బ్రార్‌కు ఛాన్స్ రాలేదు. అప్పుడు అండగా ఉన్న శ్రేయస్ సరైన సమయంలో అతడిని బరిలోకి దింపాడు. ఫలితం రాబట్టాడు.

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో..

టాప్-2లోకి పంజాబ్ చేరుకోవడంలో ఆ జట్టు ఆటగాళ్ల ఆల్ రౌండ్ ప్రదర్శన ఉంది. టాప్-5 బ్యాటర్లలో జట్టుకు చెందిన ఒక్క ఆటగాడూ లేడు. అయినా, భారీ స్కోర్లు చేసింది. లక్ష్యాలను ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 514 పరుగులతో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ విషయానికొస్తే.. అర్ష్‌దీప్ సింగ్ మాత్రమే టాప్-5 బౌలర్లలో పంజాబ్ నుంచి చోటు దక్కించుకున్నాడు. అతడు 14 మ్యాచుల్లో 18 వికెట్లు తీశాడు. అతడితో పాటు మార్కో యాన్సెన్ 16 వికెట్లు పడగొట్టాడు. అందుకే, పంజాబ్ విజయాలు వెనుక సమష్టి కృషి ఉందనేది కాదనలేని వాస్తవం.

# కళ కంటే భావోద్వేగాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి: కమల్ హాసన్



2- కళ కంటే భావోద్వేగాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ అన్నారు. 'థగ్ లైఫ్' ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. పహల్గాం ఘటన చాలా బాధాకరమని అన్నారు.

"అలాంటి బాధాకర పరిస్థితుల్లో మేం సినిమా ప్రచారాలను, సెలబ్రేషన్స్‌ను కూడా వాయిదా వేసుకున్నాం. ఇప్పటి వరకూ థగ్ లైఫ్‌కు సంబంధించి అనుకున్న స్థాయిలో భారీ ఈవెంట్‌ను నిర్వహించలేదు. ఆపరేషన్ సిందూర్ పూర్తి అయింది అని ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. అందుకే మేం ఇప్పటికీ ఆ ఈవెంట్‌ను నిర్వహించలేదు. ఒకవైపు అలాంటి బాధాకర పరిస్థితులు ఉంటే వేడుకలు చేసుకోలేం కదా. కళ కంటే భావోద్వేగాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. కశ్మీర్ టూరిజాన్ని పెంచడానికి.. పహల్గాం ఘటన తర్వాత పర్యాటకుల్లో భయాన్ని పోగొట్టడానికి కచ్చితంగా నేను అక్కడికి వెళ్తాను. ఎందుకంటే అది కూడా నా ప్రదేశమే. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ నాకు హోమ్ టౌన్‌తో సమానం" అని చెప్పారు.

'థగ్ లైఫ్ రిలీజ్ నేపథ్యంలో ప్రచారాల్లో భాగంగా ఆడియో విడుదల కార్యక్రమాన్ని మే 16న భారీ స్థాయిలో నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, ఆ సమయంలో దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల కారణంగా దాన్ని వాయిదా వేసిన విషయం తెలిసిందే. 'నాయకన్' (1987) వంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో నిర్మించిన చిత్రం కావడంతో 'థగ్ లైఫ్'పై అందరిలో ఆసక్తి నెలకొంది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది రానుంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.




# అందరూ కచ్చితంగా చూడాల్సిన చిత్రమిది.. 'అనగనగా'పై రఘు రామకృష్ణ రాజు ప్రశంసలు

ఈటీవీ విన్ ( వేదికగా ఇటీవల విడుదలైన 'అనగనగా'పై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు (%=ఖస్త్రష్ట్రబతీఖుఝ ఖతీఅంష్ట్రఅఖ =ఖయబ%) ప్రశంసలు కురిపించారు. ఎన్నో సున్నితమైన అంశాలను హృదయానికి హత్తుకునేలా చూపించారంటూ చిత్రబృందాన్ని అభినందించారు.

"తల్లిదండ్రులు, విద్యార్థులు కచ్చితంగా చూడాల్సిన సినిమా ఇది స్కూళ్లు, కాలేజీల్లో పిల్లల ఆత్మహత్యల అంశాన్ని సున్నితంగా స్పృశిస్తూ.. ఎటువంటి అసభ్య పదజాలం లేకుండా దీన్ని రూపొందించారు. కఠినంగా ఉండేవాళ్లు కూడా ఈ సినిమా చూసి కచ్చితంగా కన్నీళ్లు పెట్టుకుంటారు. అలాంటి కథాంశంతో ప్రతిఒక్కరూ ఆలోచించే విధంగా దీన్ని తెరకెక్కించారు'' అని ప్రశంసించారు. ఇలాంటి దర్శక నిర్మాతలను ప్రోత్సహిస్తున్నందుకు ఈటీవీ విన్‌ను రఘు రామకృష్ణ రాజు కొనియాడారు.

ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే లక్ష్యంగా ఈటీవీ విన్ మంచి సినిమాలను అందిస్తోంది. అందులో భాగంగానే 'అనగనగా'ను ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. విడుదలైన నాటి నుంచి ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. సుమంత్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు సన్నీ సంజయ్ దీన్ని తెరకెక్కించారు.

# పవన్ చిత్రాల్ని ఆపే దమ్ము.. ధైర్యం ఎవరికీ లేవు: దిల్‌రాజు

పవన్ కల్యాణ్ సినిమాల్ని ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవున్నారు ప్రముఖ నిర్మాత, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ( 'హరి హర వీరమల్లు' చిత్రమే లక్ష్యంగా థియేటర్ల బంద్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నది కేవలం అపోహేనని.. అసలు బంద్ చేయాలన్న ఉ



ద్దేశమే ఎవరికీ లేదని.. కానీ, ఆ విషయంలో సమాచారం తప్పుగా వెళ్లిందని... దాన్ని వెంటనే ఇటు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలైనా, అటు ఎగ్జిబిటర్లైనా ఖండించి ఉంటే ఇంత సమస్య జరిగేది కాదన్నారు. ఏపీ, తెలంగాణ రెండు ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమకు పెద్దన్న లెక్కని.. ఎప్పుడూ పరిశ్రమకు అండగా ఉంటామని రెండు ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని తెలిపారు. ఈ పరిశ్రమలోని సమస్యల్ని పరిష్కరించుకోగలగాలంటే ముందు ఇక్కడ అందరిలో ఐక్యత రావాలని.. అప్పుడే ఏదైనా సాధించగలుగుతామని చెప్పారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో దిల్‌రాజు మాట్లాడారు. థియేటర్ల విషయంలో కొన్ని మీడియా సంస్థలు 'ఆ నలుగురు' అంటూ ఇష్టారీతిన వార్తలు రాస్తున్నాయని.. అందులోకి తన పేరును తీసుకురావొద్దని కోరారు.

''నైజాంలో 370 సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉంటే.. మా ఎస్వీసీ వద్ద ఉన్నవి కేవలం 30 థియేటర్లు మాత్రమే. ఏషియన్, సురేశ్ కంపెనీల్లో 90 ఉన్నాయి. మిగతా థియేటర్లను వాటి యజమానులు, వాళ్లకు సంబంధించిన వాళ్లు మాత్రమే నడుపుతున్నారు. ఇక వీటితో పాటు మాకు ఉత్తరాంధ్రలో 20థియేటర్లు ఉన్నాయి. ఇక థియేటర్ల బంద్ అనే ప్రచారం విషయానికొస్తే.. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్యను అనవసరంగా తెలంగాణకు ఆపాదించార"న్నారు. ఈ నెల 18న తెలంగాణ, ఏపీ ఎగ్జిబిటర్లతో ఓ మీటింగ్ జరిగినప్పుడు.. కొందరు తమ సమస్యలకు పరిష్కారం దొరక్కపోతే జూన్ 1నుంచి థియేటర్లు బంద్ చేస్తామని అనగానే.. తాను వారించానని చెప్పారు. అనంతరం వాళ్లూ తన నిర్ణయంతో ఏకీభవించినట్లు తెలిపారు. కానీ, ఈలోపే ఛాంబర్ మీటింగ్‌లో ఏం జరిగిందో తెలియకుండానే కొన్ని మీడియాల్లో 'థియేటర్ల బంద్' అంటూ బ్రేకింగ్‌లు వేశారని.. అప్పుడే ఛాంబర్ స్పందించి ఆ వార్తల్ని ఖండించి ఉంటే ఇంత సమస్య వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి విషయాల్లో మీడియా కూడా సంయమనంతో ఉండాలని.. వీలైతే సమస్యల్ని పరిష్కరించడానికి ప్రయత్నించాలని కోరారు.

ఇండస్ట్రీలో అందరూ ఎవరి దారి వారిదన్నట్లుగా ఉన్నారని.. తమకేమైనా సమస్య వస్తే వ్యక్తిగతంగా వెళ్లి ప్రభుత్వాన్ని కలుస్తున్నారు తప్ప.. సమష్టిగా వెళ్లి సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ఆలోచన చేయట్లేదని చెప్పారు. నిజానికిది నిర్మాతలంతా కలిసి పెట్టాల్సిన ప్రెస్‌మీట్ అని.. కానీ, ఎవరికి వారే వ్యక్తిగతంగా మీడియాతో మాట్లాడుతున్నారని... కలిసి కూర్చొని మాట్లాడితే ఎవరేం మాట్లాడతారోనన్న భయం వల్లే ఇలా జరుగుతోందని చెప్పారు. అందరూ కలిసుంటే బాగుంటుందని.. కానీ, అది కుదరట్లేదని దిల్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో ప్రతిదానికి భయపడుతూ ఉండేవాళ్లమని.. కానీ, ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఇండస్ట్రీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని.. ఈ విషయంలో పవన్ కల్యాణ్ అందిస్తున్న సహకారాన్ని మర్చిపోలేమని.. ఆయన మాకు పెద్దన్న లాంటి వారని.. తను తిడితే పడతామని.. తాజాగా ఇండస్ట్రీలో చోటు చేసుకున్న పరిస్థితులు ఆయనకు కోపం తెప్పించాయన్నారు.

సింగిల్ స్క్రీన్ థియేటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత నిర్మాతలదేనని చెప్పిన దిల్‌రాజు.. పర్సంటేజీ - అద్దె విధానాల రగడపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో 90శాతం వరకు సినిమాలు పర్సంటేజీ విధానంపైనే ఆడుతున్నాయని.. 10శాతం మాత్రమే అద్దె పద్ధతిలో నడుస్తున్నాయని, దీనిపై అందరికీ అసంతృప్తి ఉందని.. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు కలిసి కూర్చుని మాట్లాడుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదన్నారు.

# 'పుష్ప'.. ఆ రోల్ నేనే చేయాల్సింది కానీ: నారా రోహిత్

తెలుగు సినిమాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చిత్రాల్లో 'పుష్ప' ఒకటి. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర కోసం మొదట నారా రోహిత్‌ను సంప్రదించారట. ఆ పాత్రలో తన లుక్‌ను కూడా సిద్ధం చేశారని ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మరి ఆ అవకాశం ఎలా మిస్ అయిందంటే..

'పుష్ప' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ తన నటనతో ఆకట్టుకున్నారు. కొన్ని సన్నివేశాల్లో హీరోకు దీటుగా నటించి మెప్పించారు. అయితే ఈ పాత్ర కోసం మొదట చిత్రబృందం నారా రోహిత్‌ను సంప్రదించిందట. ఈ విషయం గురించి ఆయన మాట్లాడుతూ.. "కొవిడ్ సమయంలో మీసాలతో ఒక ఫొటోను సిద్ధం చేసి నాకు పంపారు. నిర్మాత ఆ పాత్ర గురించి మాట్లాడారు. ఆ తర్వాత సుకుమార్ కూడా దీనిపై నాతో చర్చించారు. అయితే,



ఇది పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలి కాబట్టి.. అన్ని భాషల్లో నటులు ఉండాలని ఆ పాత్రలో ఫహాద్ ఫాజిల్‌ను తీసుకున్నారు'' అని తెలిపారు. దీంతో మంచి పాత్ర మిస్ అయిందని అభిమానులు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం నారా రోహిత్ 'భైరవం'తో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. బెల్లకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటించిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# భైరవం.. మంచి సినిమా చూశామన్న సంతృప్తినిస్తుంది

''భైరవం' చిత్రం అందరికీ ఓ అద్భుతమైన థియేట్రికల్ అనుభూతిని అందిస్తుంది. ఓ మంచి సినిమా చూశామన్న సంతృప్తిని కలిగిస్తుంది'' అన్నారు కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ). ఆయన.. మంచు మనోజ్ ( నారా రోహిత్ ప్రధాన పాత్రధారులుగా విజయ్ కనకమేడల తెరకెక్కించిన ఈ సినిమాని కె.కె.రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలు. ఈ సినిమా ఈ నెల 30న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "దర్శకుడు విజయ్ ఈ చిత్ర కంటెంట్‌ను నాకు చూపించాడు. చాలా అద్భుతంగా ఉంది. యాక్షన్ సినిమాలు చూసే వాళ్లందరికీ గొప్ప అనుభూతిని అందిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కొంత గ్యాప్ తర్వాత ఈ చిత్రంతో కంబ్యాక్ ఇస్తున్నారు. ఇది వాళ్ల కెరీర్‌లో మరో మంచి సినిమాగా నిలుస్తుంది" అన్నారు. "సమష్టి కృషికి ఫలితం ఈ చిత్రం. ఇది థియేటర్లలో మరపురాని గొప్ప అనుభూతిని అందిస్తుంది" అన్నారు నిర్మాత కె.కె.రాధామోహన్.

హీరో బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "అందరికీ ఓ మంచి సినిమా ఇవ్వాలన్న లక్ష్యంతో మేమెంతో కష్టపడి, ఇష్టపడి ఈ చిత్రం చేశాం. దీని ఫైనల్ కట్ చూశాను.. అదిరిపోయింది. మే 30న మనందరికీ పెద్ద పండగ. థియేటర్లలో మామూలుగా ఉండదు" అన్నారు. "మేము సక్సెస్‌లో ఉన్నామా? సినిమాలు చేస్తున్నామా? ఇవేమీ లెక్కలేసుకోకుండా కేవలం మమ్మల్ని నమ్మి నిర్మాత రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది విజయం సాధించాలని మేమంతా వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నాం. నేను కష్టాల్లో ఉన్నప్పుడు నాకు అండగా నిలిచిన అభిమానులకు కృతజ్ఞతలు" అన్నారు హీరో మంచు మనోజ్.

నారా రోహిత్ మాట్లాడుతూ.. "ఈ సినిమా జరుగుతున్నప్పుడు మా కుటుంబంలో ఓ విషాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో ఈ చిత్రబృందమంతా నాకెంతో అండగా నిలిచింది. అందుకే ఈ చిత్రం నాకు జీవితాంతపు జ్ఞాపకం. ఇంత మంచి సినిమాని నా దగ్గరకు తీసుకొచ్చిన బెల్లంకొండ సురేశ్‌కు కృతజ్ఞతలు" అన్నారు. దర్శకుడు విజయ్ కనకమేడల మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో యాక్షన్ మరోస్థాయిలో ఉంటుంది.



# కాలుష్యంతో గర్భిణుల్లో ఫ్లూ

వాయు కాలుష్యం బారినపడకుండా గర్భిణులను కాపాడుకోవటం ఎంతైనా అవసరమని తాజా అధ్యయనం సూచిస్తోంది. గాలిలోని అతి సూక్ష్మ రేణువుల (యూఎఫ్‌పీలు) మూలంగా గర్భిణుల్లో శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరుగుతున్నట్టు తేలటమే దీనికి కారణం. వాయు కాలుష్యం



ఊపిరితిత్తుల్లోని రక్షణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పూ పెరుగుతుంది. మామూలుగానే గర్భిణులకు తీవ్ర ఫ్లూ ముప్పు ఎక్కువ. అయినా కూడా వాయు కాలుష్యం, ఇన్‌ఫ్లూయెంజా మధ్య సంబంధంపై ఇప్పటివరకూ పెద్దగా అధ్యయనాలు జరగలేదు. దీనిపై లోతుగా దృష్టి సారించాలని.. తల్లుల ఆరోగ్యం మీద స్వల్పకాలంలో, దీర్ఘకాలంలో పడే ప్రభావాలను నివారించటానికిది అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. గర్భిణుల్లో రక్తం మరింత ఎక్కువగా పంప్ కావటం.. శ్వాసించేటప్పుడు ఎక్కువ మొత్తంలో గాలిని తీసుకోవటం, వదలటం.. పిండాన్ని రక్షించటానికి తోడ్పడే కొన్ని రోగనిరోధక కణాల్లో మార్పులు సంభవించటం వంటివన్నీ వీరిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరగటానికి దోహదం చేస్తున్నాయని వివరిస్తున్నారు. ఫ్లూ టీకా సమర్థమైంది, సురక్షితమైంది అయినప్పటికీ గర్భిణుల్లో దీని సామర్థ్యం 50% కన్నా తక్కువగానే ఉంటుంది. అందువల్ల టీకా తీసుకున్నప్పటికీ వీరికి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ ముప్పు ఎక్కువగానే ఉంటుందని పరిశోధకులు గుర్తుచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది అకాల మరణాల్లో తొమ్మిదింటికి కాలుష్యమే కారణమవుతోంది. వాయు మిశ్రమాలు, అతి సూక్ష్మ రేణువులు ఎంతోమందికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యంతో ప్రమాదం ఎక్కువగా గలవారిని గుర్తించి, కాపాడుకోవాల్సిన అవసరముందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఫ్లూ, యూఎఫ్‌ఏలు ఎక్కువగా ఉండే పట్టణ ప్రాంతాల్లో గర్భిణులను కాపాడుకోవటానికి కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.


# పాత జలుబు కొత్తగా..

ఇదిగో జలుబు అంటే అదిగో కరోనా అన్నట్టుగా మారింది పరిస్థితి. ఏ కొత్త వైరస్ విజృంభించినా మహమ్మారిలా మారుతుందేమోననే వణికిపోతున్నాం. కొవిడ్ అంతలా భయపెట్టింది! అందుకేనేమో మామూలుదైన హెచ్3ఎన్2 వైరస్‌కూ ఇప్పుడు బెంబేలెత్తిపోతున్నాం. నిజానికి అంత ఆందోళన అవసరం లేదు. కొవిడ్‌లా ఇదేమీ కొత్తది కాదు. ఏటా వచ్చే సీజనల్ ఫ్లూనే. అలాగని అసలే ప్రమాదం లేదనుకోలేం. కొందరికి తీవ్రంగానూ పరిణమించొచ్చు. కాబట్టి జాగ్రత్త అవసరం.

ఏటా కాలాల వారీగా వచ్చే ఫ్లూ మనదేశంలో అంత ప్రమాదకరమైంది కాదు. దీన్ని అంతగా పట్టించుకునేవారూ కాదు. స్వైన్‌ఫ్లూ రాకతో ఇదెంత ప్రమాదకరమైందో తెలిసొచ్చింది. అది కొందరిలో న్యూమోనియాకు దారితీయటం, ప్రాణాంతకంగా పరిణమించటం తెలిసిందే. అప్పటి నుంచీ ఫ్లూ విషయంలో నిర్లక్ష్యం తగదనే అవగాహన పెరిగింది. ఆసుపత్రుల్లోనూ ప్రత్యేకించి దీనిపై దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం హెచ్3ఎన్2 కొత్తగా విజృంభిస్తుండటంతో కలకలం మొదలైంది. కాలాల వారీగా వచ్చే ఫ్లూలో ఇదొకరకం.

# ఆస్థమా శాపం కాదు

ఆస్థమా దీర్ఘకాల సమస్యే కావొచ్చు. జీవితాంతం వేధించేదే కావొచ్చు. అంతమాత్రాన భయపడాల్సిందేమీ లేదు. శాపంగా భావించాల్సిన పనీ లేదు. దీనికిప్పుడు మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా వాడుకుంటే ఆస్థమాను చాలావరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే మనదేశంలో మందులపై సరైన అవగాహన లేకపోవటం.. జబ్బు మీద అపోహలు, భయాలు నెలకొనటం పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్థమా బాధితులతో పోలిస్తే మనదేశంలో 13% మంది దీంతో బాధపడుతుండగా.. ఆస్థమా మరణాల్లో 42% మనదగ్గరే సంభవిస్తుండటం గమనార్హం. ఇలాంటి వ్యత్యాసాలను తగ్గించే ఉద్దేశంతోనే 'ఆస్థమా చికిత్స అందరికీ' అని వరల్డ్ ఆస్థమా డే నినదిస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్థమా ఎందుకు వస్తుంది? ఎలా నియంత్రణలో ఉంచుకోవచ్చు? అనేవి తెలుసుకొని ఉండటం మంచిది.



ఆస్థమా ప్రధానంగా ఊపిరితిత్తుల్లోని గాలి గొట్టాల సమస్య. దీనికి మూలం అలర్జీ. కంట్లో నలుసు పడితే దురద పుడుతుంది కదా. కన్ను ఎరుపెక్కటం, నీరు కారవటమూ మొదలవుతాయి. సరపడని పదార్థాలు తగిలినపుడు ఊపిరితిత్తుల్లోనూ ఇలాగే జరుగుతుంది. మనం ముక్కుతో పీల్చుకునే గాలి శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తుల లోపలికి చేరుకుంటుంది. ఈ శ్వాసనాళం పైనుంచి రెండుగా చీలుతూ వచ్చి.. మళ్లీ చిన్నచిన్న గొట్టాలుగా విడిపోతూ.. అతి సూక్ష్మమైన గాలిగదుల్లోకి గాలిని చేరవేస్తుంది. సాధారణంగా దుమ్ము ధూళి ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు దగ్గు రావటం మామూలే. ఇది హాని కారకాలు లోపలికి ప్రవేశించకుండా, వాటిని బయటకు నెట్టివేయటానికి శరీరం చేసే ప్రయత్నమే. అయితే ఆస్థమా వచ్చే స్వభావం (అటోపీ) గలవారికి ఇలాంటి మామూలు విషయాలే పెద్ద సమస్యగా మారతాయి. దుమ్మూ ధూళి, పుప్పొడి, రసాయనాల వంటివి తగిలినప్పుడు లోపల అలర్జీ ప్రేరేపితమై గాలిగొట్టాలు విపరీతంగా స్పందిస్తుంటాయి. ఆస్థమాకు మూలం ఇదే. గాలిగొట్టాలకు అలర్జీ కారకాలు తగిలినప్పుడు రోగనిరోధక కణాలు అతిగా స్పందిస్తాయి. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలవుతుంది. అప్పుడు గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. గాలి గొట్టాల్లో జిగురుద్రవం ఉత్పత్తీ పెరుగుతుంది. ఇది లోపలే చిక్కుకు పోతుంది. చుట్టుపక్కలా వాపు మాదిరి మార్పులు మొదలవుతాయి. దీంతో శ్వాస తీసుకోవటం, వదలటం కష్టమైపోతుంది. ఫలితంగా దగ్గు, పిల్లికూతలు, ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి అవటం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ లక్షణాలు కొందరిలో కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. కొందరికి నిరంతరం వేధిస్తుండొచ్చు. కొందరికి ఎలాంటి లక్షణాలు లేకుండానూ ఆస్థమా ఉండొచ్చు (సైలెంట్ చెస్ట్).

ఎవరికి? ఎందుకు?

పిల్లల దగ్గర్నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా ఆస్థమా రావొచ్చు. అయితే ఆస్థమా బాధితుల్లో సుమారు సగం మందికి పదేళ్ల వయసులోపే తొలి లక్షణాలు మొదలవుతుంటాయి. ఆస్థమాతో బాధపడే పిల్లల్లో చాలామందిలో ఆరేళ్లలోపే తొలిసారి ఆస్థమా దాడి చేయటం చూస్తుంటాం. దీనికి ప్రధాన కారణం వంశపారంపర్యంగా సంక్రమించే జన్యువులు. అయితే తల్లిదండ్రులకు ఆస్థమా ఉన్నంత మాత్రాన పుట్టే పిల్లలకు తప్పకుండా రావాలనేమీ లేదు. తల్లిదండ్రులిద్దరికీ ఆస్థమా ఉంటే పిల్లలకు 70% వరకు రావొచ్చు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికే ఆస్థమా ఉంటే 30% వరకు వచ్చే అవకాశముంది. అదేపనిగా అలర్జీ కారకాలకు గురవుతున్నప్పుడు జన్యువులు లేకపోయినా ఆస్థమా దాడి చేయొచ్చు. ఆస్థమా బాధితుల్లో సుమారు 6% మంది ఇలాంటివారే. పుట్టుకతో ఆస్థమా జన్యు స్వభావం ఉన్నా అందరికీ సమస్యలు తెచ్చిపెట్టకపోవచ్చు. చాలావరకు నిద్రాణంగానే ఉంటుంది. అలర్జీ కారకాల ప్రభావానికి గురైనప్పుడు ఈ జన్యు స్వభావం బయటపడుతుంది. ఎండుగజ్జి లేదా ఆహార అలర్జీ గల పిల్లలకు ఆస్థమా ముప్పు ఎక్కువ. మానసిక ఆందోళన, ఒత్తిడి, కొన్నిరకాల వృత్తులు, ఇన్‌ఫెక్షన్ల వంటివీ ఆస్థమాను ప్రేరేపించొచ్చు.

లక్షణాలేంటి?

దగ్గు.. ముఖ్యంగా పడని వాతావరణంలో దగ్గు వస్తుంటుంది. శ్వాస తీసుకోవటం, వదలటంలో ఇబ్బంది కలుగుతుంది. ఛాతీ బరువుగా, బిగుతుగానూ అనిపించొచ్చు. శ్వాసిస్తున్నప్పుడు, దగ్గినప్పుడు పిల్లికూతలు వస్తుంటాయి. అయితే అందరిలో అన్ని లక్షణాలూ ఉండాలనేమీ లేదు. కొందరికి దగ్గు ఒక్కటే ఉండొచ్చు. పిల్లికూతలు, ఆయాసం అంతగా ఉండకపోవచ్చు. దీని లక్షణాలూ వస్తూ పోతుంటాయి కూడా. కొందరికి ఉన్నట్టుండి తలెత్తొచ్చు. తీవ్రంగానూ ఉండొచ్చు. ఇలాంటి సమయంలో శ్వాస తీసుకోవటం చాలా కష్టమైపోతుంది.

ఇన్‌హేలర్లపై అనుమానాలొద్దు

ఇన్‌హేలర్లు సురక్షితం. ఆందోళన, అనుమానాలు వద్దు. ఆస్థమా చాలా తీవ్రంగా ఉంటేనే, చివరిదశలోనే ఇన్‌హేలర్లు వాడుతారని అనుకోవద్దు. ఇవి ప్రాథమిక, ఉత్తమ చికిత్స సాధనాలని తెలుసుకోవాలి. వీటితో తీసుకునే మందు మోతాదు మైక్రోగ్రాముల్లో ఉంటుంది. నేరుగా శ్వాసమార్గాల్లోకే చేరుకుంటుంది. కాబట్టి పెద్దగా నష్టమేమీ ఉండదు. ఈ మందులకు అలవాటు పడటమనేది ఉండదు.

ఆస్థమా పిల్లల విషయంలో– 'పెరిగే వయసు కదా. ఇప్పట్నుంచే ఇన్‌హేలర్లు ఎందుకు?' అని కొందరు వెనకాడుతుంటారు. స్టిరాయిడ్ల వాడకంతో ఎదుగుదల కుంటుపడుతుందని భయపడుతుంటారు. ఇది తప్పు. ఆస్థమా నియంత్రణలో లేకపోతేనే ఎదుగుదల దెబ్బతింటుంది. డాక్టర్ సూచించిన మోతాదులో మందు వాడితే ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.

ఇన్‌హేలర్లు ఖరీదైనవని మరికొందరి అభిప్రాయం. మాత్రలతో పోలిస్తే వీటి ధర ఎక్కువే కావొచ్చు. కానీ వీటిని సరిగా వాడకపోవటం వల్ల ఆసుపత్రిలో చేరితే అయ్యే ఖర్చుతో పదేళ్లకు సరిపడిన ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు.

బయటి ఊళ్లకు వెళ్లినా వెంట ఇన్‌హేలర్లు తీసుకెళ్లాలి. వీటి వాడుకోవటాన్ని నామోషీగా భావించొద్దు. ఇన్‌హేలర్ వాడకంలో తప్పులు చేయొద్దు. దీన్ని నొక్కుతూనే మందును లోనికి పీల్చుకోవాల్సి ఉంటుంది. ఇన్‌హేలర్‌కు స్పేసర్‌ను జోడించి మందు పీల్చుకోవటం అన్ని విధాలా మంచిది.

# ఎండకు బాల గుండెలు జాగ్రత్త

ఎండ వేడిని తట్టుకోవటం ఎవరికైనా కష్టమే. గుండెలో రంధ్రాలతో పుట్టిన పిల్లలకైతే మరీ కష్టం. పుట్టిన తర్వాత గుండెజబ్బుల బారినపడే చిన్నారులకూ ఇబ్బందే. అందువల్ల వేసవిలో ఇలాంటి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవటం తప్పనిసరి.

సాధారణంగా ఆక్సిజన్‌తో కూడిన 'మంచి' రక్తం, ఆక్సిజన్‌ను కణాలు వాడుకున్నాక మిగిలే 'చెడు' రక్తం ధమనుల్లో, సిరల్లో వేర్వేరుగా ప్రవహిస్తుంటుంది. గుండెలోనూ వేర్వేరు గదులు ఇవి కలిసిపోకుండా చూస్తాయి. అయితే గుండె గదుల మధ్య గోడలకు రంధ్రాలు గల పిల్లల్లో మంచి, చెడు రక్తం కలిసిపోతుంటాయి. దీంతో రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గిపోతుంది. ఫలితంగా అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు రక్తం సరిపోవటం లేదనే ఉద్దేశంతో శరీరం మరింత ఎక్కువగా రక్తం ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. వీటి సంఖ్య మరీ ఎక్కువైతే రక్తం బాగా చిక్కగా అవుతుంది. ఎండాకాలంలో దీని ముప్పు మరింత ఎక్కువవుతుంది.



రక్తం చిక్కబడితే ప్రమాదం

వేసవిలో వాతావరణ ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. వేడిని తట్టుకోవటానికి ఒంట్లోని నీరు చెమట రూపంలో ఎక్కువగా బయటకు పోతుంది. దీంతో ఒంట్లో నీటిశాతం తగ్గి, రక్తం చిక్కబడే ముప్పు తలెత్తుతుంది. ఒకవేళ వాంతులు, విరేచనాలు అవుతుంటే ఇది మరింత ఎక్కువవుతుంది కూడా. రక్తం చిక్కబడినప్పుడు తలనొప్పి, తీవ్రమైన అలసట, మగ వంటి లక్షణాలు (హైపర్ విస్కాసిటీ సిండ్రోమ్) తలెత్తుతాయి. రక్తం సిరల్లో గడ్డకట్టే ప్రమాదమూ (వీనస్ థ్రాంబోసిస్) ఉంటుంది. తలలోని సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడితే మెదడులో చీము పట్టి పరిస్థితి తీవ్రమవుతుంది. కాబట్టి గుండె లోపాలతో పుట్టిన పిల్లల విషయంలో వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తగా ఉండాలి

గుండె లోపాలు గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయొద్దు. వీరిని చెమట ఎక్కువగా పట్టే బీచ్‌ల వంటి చోట్లకు తీసుకెళ్లటం మంచిది కాదు.

నీరు, ద్రవాలు ఎక్కువగా తాగించాలి. పండ్ల రసాలు కూడా మంచివే.

వాంతులు, విరేచనాలు అవుతుంటే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సెలైన్ ఎక్కించాల్సి ఉంటుంది.

గుండెలో రంధ్రం గల పిల్లలు తలనొప్పి వస్తుందన్నా, రోజూ జ్వరం వస్తున్నా, కళ్లు సరిగా కనిపించటం లేదన్నా తాత్సారం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సీటీ స్కాన్ చేయించాలి. మెదడులో చీము, మెదడు సిరల్లో రక్తం గడ్డలుంటే తక్షణం చికిత్స చేయించాలి.

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు.. మగత, ఆయాసం, అలసట ఉన్నప్పుడు రక్తం చిక్కదనాన్ని తెలిపే పీసీవీ పరీక్ష చేయించాలి. చిక్కదనం మరీ ఎక్కువైతే కొన్నిసార్లు కొంత రక్తాన్ని బయటకు తీయాల్సి రావొచ్చు.

రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటం వల్ల కొందరు పిల్లలు నీలంగా మారుతుంటారు (బ్లూ బేబీస్). బిగ్గరగా ఏడ్చినా కూడా పెదవులు, గోళ్లు, ముఖం వంటివి నీలంగా మారుతుంటాయి. ఇలాంటి పిల్లలకు చిన్నప్పుడు షంట్ ఆపరేషన్ చేసి, కొద్ది సంవత్సరాల తర్వాత పెద్ద ఆపరేషన్ చేస్తుంటారు. వీరి విషయంలో వేసవిలో ఇంకాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే రక్తం చిక్కబడి, షంట్ మూసుకుపోయే ప్రమాదముంది. వీరికి అవసరాన్ని బట్టి డాక్టర్లు ఆస్ప్రిన్ మాత్రలు సూచిస్తుంటారు. వీటిని క్రమం తప్పకుండా వేసుకునేలా చూడాలి.

పుట్టిన తర్వాత– గుండె వైఫల్యం (కార్డియో మయోపతీ) తలెత్తిన పిల్లలకు దీర్ఘకాలం వైద్యం అవసరం. వీరికి డాక్టర్లు ఒంట్లోంచి నీరు ఎక్కువగా బయటకు పోవటానికి మందులు సూచిస్తుంటారు. ఈ మందులు వేసుకునేవారికి ఎండాకాలంలో మరింత ఎక్కువగా ఒంట్లోంచి నీరు బయటకు పోయి, ఖనిజ లవణాలు తగ్గిపోవచ్చు. దీంతో బాగా నీరసిస్తారు. కొన్నిసార్లు గుండె లయ తప్పొచ్చు. ఇది చాలా ఇబ్బందులకు దారితీయొచ్చు. కాబట్టి వీరి విషయంలో ముందే డాక్టర్‌ను సంప్రదించి, మందుల మోతాదులో అవసరమైన మార్పులు చేసుకోవాలి. పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడే పిల్లల విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువగా తిరిగితే వీరికి వేసోవేగల్ సింకోప్ సమస్య తలెత్తొచ్చు. ఇందులో ఉన్నట్టుండి రక్తపోటు తగ్గిపోయి, పిల్లలు కింద పడిపోవచ్చు. కొన్నిసార్లు మరణించే ప్రమాదమూ ఉంటుంది. కాబట్టి పల్మనరీ హైపర్‌టెన్షన్ గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయకూడదు.

# సురక్షిత క్యాన్సర్ మందుల దిశగా..

సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణ దిశగా మరో ముందడుగు పడింది. కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీయటానికి గల కారణాన్ని యూసీఎల్ పరిశోధకులు గుర్తించారు మరి. క్యాన్సర్ చికిత్సలో అధునాతన ఔషధాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మరణాల నుంచి కాపాడుతున్నాయి. జీవనకాలాన్ని పెంచుతున్నాయి. అయితే కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీస్తుంటాయి. ఇది రకరకాల రూపాల్లో ఉండొచ్చు. కొందరిలో గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే.. కొందరిలో గుండె వైఫల్యం సంభవించొచ్చు. కానీ ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయనేది తెలియకుండానే ఉండిపోయింది. దీని విషయంలో యూసీఎల్ పరిశోధకులు ఓ కొత్త విషయాన్ని గుర్తించారు. గుండెజబ్బు ముప్పు పెరగటానికి దోహదం చేసే రక్తంలోని ప్రొటీన్లు క్యాన్సర్ చికిత్సలో వాడే మందులతోనూ ప్రభావితమవుతున్నాయని కనుగొన్నారు. ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయో విశ్లేషించటానికి, గుండెజబ్బు ముప్పు గలవారిని గుర్తించటానికి తమ అధ్యయన ఫలితాలు తోడ్పడగలవని పరిశోధకులు చెబుతున్నారు. మున్ముందు సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణకూ దారితీయగలవని ఆశిస్తున్నారు. గుండె వైఫల్యం వంటి గుండె జబ్బుల చికిత్సకు కొత్త మందుల రూపకల్పనకూ



ఈ అధ్యయనం దారులు తెరచింది. గుండెజబ్బు ముప్పుతో ముడిపడిన ప్రొటీన్లను అడ్డుకోవటం లేదా ముప్పును తగ్గించే ప్రొటీన్లను ప్రేరేపితం చేయగలిగే మందులతో మంచి ఫలితం కనిపించొచ్చని భావిస్తున్నారు.

# ఇదేం కడుపునొప్పి?

మీరు ఎండోస్కోపీ, కొలనోస్కోపీ చేయించుకున్నారు. పెద్దగా సమస్యలేమీ బయటపడలేదు. కాబట్టి ప్రమాదకరమైన జబ్బేదీ లేకపోవచ్చు. మీరు వాడుతున్న మందులతో అన్నవాహికలోకి జీర్ణరసాలు ఎగదన్నుకొని రావటం (రిఫ్లక్స్), డ్యుయోడినమ్ అల్సర్ సమస్యలు ఇప్పటికే తగ్గిపోయి ఉండాలి. అయినా నొప్పి, మంట తగ్గలేదంటే ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయేమో చూడాల్సి ఉంటుంది. మీరు తెలిపిన లక్షణాలను బట్టి ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్) లేదా నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో ఏదో ఒకటి ఉండొచ్చని అనిపిస్తోంది. ఐబీఎస్‌లో రకరకాల లక్షణాలుంటాయి. వీటిల్లో ఒకటి తరచూ నొప్పి రావటం. విరేచనాలు, మలబద్ధకం కూడా ఉండొచ్చు. కొందరిలో ఇవి రెండూ కలిసి ఉండొచ్చు. నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో పుండు లేకపోయినా అజీర్ణం, మంట వంటివి వేధిస్తుంటాయి. కాబట్టి ఆయా లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. నొప్పి, మంట తగ్గటానికి ఒమిప్రాజోల్ ఒక్కటే కాదు.. ఇతరత్రా మందులూ ఉన్నాయి. ముఖ్యంగా ప్రొకైనటిక్స్ రకం మందులు మేలు చేస్తాయి. ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ అయితే పేగుల కదలికలను నియంత్రించే మందులు ఉపయోగపడతాయి. వీటిని వైద్యుల పర్యవేక్షణలో ఆరంభించాల్సి ఉంటుంది. ముందుగా ఏ మందు పనిచేస్తుందో గుర్తించి, వాటిని వాడుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు మానసిక ఒత్తిడితోనూ నొప్పి, మంట వంటివి తలెత్తొచ్చు. కాబట్టి యోగా, ధ్యానం వంటి వాటితో మానసిక ప్రశాంతత సాధించేందుకు ప్రయత్నించాలి. ఏవైనా పదార్థాలు తిన్నప్పుడు ప్రత్యేకించి నొప్పి, మంట వస్తున్నట్టు గుర్తిస్తే ఆపెయ్యాలి. ఐబీఎస్ గలవారికి త్వరగా జీర్ణం కాని పిండి పదార్థాలు



తక్కువగా ఉండే లో ఫాడ్‌మ్యాప్ ఆహార పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. కొన్ని జబ్బులు పరీక్ష చేసినప్పుడు చిన్నగా ఉండటం వల్ల కనిపించకపోవచ్చు. కొంతకాలం తర్వాత బయటపడొచ్చు. కాబట్టి మీరు క్రమం తప్పకుండా వైద్యుడిని సంప్రదిస్తూ ఉండటం మంచిది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy